

నవతెలంగాణ

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి

1

మంగళవారం 01ఆగస్టు 2023

ఎస్ఎఫ్ఐ సమరబేరి సైకిల్ యాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ -రామన్నపేట

సంక్షేమ హాస్టళ్ల సంరక్షణ-ప్రభుత్వ విద్యారంగ సంరక్షణ కోసం ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆగస్టు 5నుండి 10 వరకు నిర్వహించే సమరబేరి సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బుర్రు అనీల్ కుమార్, వనం రాజు అన్నారు. సోమవారం స్థానిక సుభాష్ సెంటర్ లో ఎస్ఎఫ్ఐ సమరబేరి సైకిల్ యాత్ర కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యల వలయంలో సంక్షేమ వసతీ గృహాలు ఉన్నాయని, కనీస సౌకర్యాలు లేక గురుకులాల్లో విద్యార్థులు అసౌకర్యాల నడమ కాలమెల్లదీస్తున్నారనితెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మండల అధ్యక్షుడు మేకల జలెందర్, కంబాలపల్లి సాయి, పిట్టల నవీన్, ఇటికాల ఉదయ్, నిమ్మల రాజు తదితరులు పాల్గొన్నారు.

బుద్ధవనం అద్భుత నిర్మాణం : ప్రొఫెసర్‌హరగోపాల్

నవతెలంగాణ-నాగార్జునసాగర్

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బుద్ధవనాన్ని ప్రత్యేక అధికారి మల్లెపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో అద్భుతంగా నిర్మిస్తున్నారని ప్రొఫెసర్ జీ.హరగోపాల్ తెలిపారు. బుధవారం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య ఆహ్వానం మేరకు ప్రొఫెసర్ హరగోపాల్ కుటుంబ సభ్యులతో సోమవారం బుద్ధవనాన్ని సందర్శించారు. అనంతరం బుద్ధవనం సిబ్బంది ఆయనకు పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించి మెమోంటో అందజేశారు. అనంతరం బుద్ధుని జీవిత ఘట్టాలను, బుద్ధ చరితవనం, జాతక వనంలో, మహాస్తుప కళా విశేషాలను డిజైన్ ఇన్‌చార్జి శ్యాంసుందర్ వివరించారు.ఈ ప్రదేశాన్ని ప్రతి ఒక్కరు చూడదగ్గ ప్రదేశమన్నారు. బుద్ధుని బోధనలు నాటి, నేటి, భవిష్యత్తు తరాలకు ఎల్లప్పుడు అవసర నియమైనవన్నారు.

మణిపూర్ ఘటనపై ...
పార్లమెంట్‌లో నోరుమెదపని ప్రధాని

- రానున్న ఎన్నికల్లో బీజేపీ ఓటమే సీపీఐ(ఎం) లక్ష్యం
- రాష్ట్రంలో బీఆర్ఎస్‌తో కలిసి పనిచేస్తాం
- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు



నవతెలంగాణ-సూర్యాపేట

మణిపూర్ రాష్ట్రంలో 90 రోజులుగా మారణహోమం జరుగుతున్నా, ప్రతిపక్షాలు పార్లమెంటు సాక్షిగా ఆందోళన చేస్తున్నా ప్రధానమంత్రి నోరు మెదపకపోవడం దురదృష్టకరమని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు.సోమవారం సాయంత్రం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.మణిపూర్ రాష్ట్రంలో వందల కొద్దీ హత్యలు, మహిళలపై లైంగికదాడులు జరుగుతున్నందున ఇంటర్నెట్ సేవలు నిలిపివేయాల్సి వచ్చిందని స్వయాన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యాఖ్యానించడం ఆ రాష్ట్రంలో బీజేపీ పాలన వైఫల్యానికి నిదర్శనమన్నారు.మణిపూర్‌లో వందల కొద్ది ఘటనలు జరిగాయని, ఆ ఘటనల్లో అనేకమంది లైంగికదాడులకు గురయ్యారని సాక్షాత్తు అక్కడి సీఎం ప్రకటించడం సిగ్గుచేటన్నారు.ఆదివాసీ మహిళ అయిన రాష్ట్రపతి, దేశ అత్యున్నత న్యాయ స్థానమైన సుప్రీంకోర్టు వెంటనే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు.మూడు నెలల నుండి మణిపూర్‌లో మారణహోమం జరుగుతుంటే దేశ ప్రధాని మోడీ ఎన్నికల ప్రచారం, విదేశాలు తిరగడం చేశారే తప్ప ఆ రాష్ట్రంలో పర్యటించి శాంతిని నెలకొల్పలేక పోయారని విమర్శించారు. ప్రధాని ప్రారంభంలోనే స్పందించి ఉంటే ఇంతటి దారుణాలు వందల కొద్ది మరణాలు, మహిళలపై సామూహిక లైంగికదాడులు జరిగేవి కావన్నారు. పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు నెత్తినోరు మొత్తుకున్నా ప్రధాని స్పందించక పోవడం దురదృష్టకరమన్నారు. కుకీ గిరిజన తెగకు సంబంధించిన ఒకరిని తల నరికి తడకకు వేలాడదీశారంటే ఆ రాష్ట్రంలో ఎంతటి భయాందోళన వాతావరణం ఉందో అర్ధమవుతుందన్నారు.శతాబ్దాలుగా గిరిజన తెగలు, ఇతర ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్న మణిపూర్‌లో మారణహోమానికి బీజేపీ మతోన్మాద రాజకీయాలే కారణమని విమర్శించారు.దేశ రక్షణ కోసం పని చేసిన ఒక సైనికుడి భార్యని తన కళ్ళముందే బట్టలూడదీసి నగ్నంగా ఊరేగించి సామూహిక లైంగికదాడి చేయడమంటే భారతమాత సిగ్గుతో తలదించుకునే విధంగా ఉందన్నారు.శాంతిని నెలకొల్పేందుకు సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో ఒక కమిటీని వేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనకు కారణమైన బీజేపీ గూండాలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీకి వ్యతిరేకంగా బీఆర్ఎస్ నిలబడిందన్నారు.అందుకే వామపక్షాలు మద్దతు ఇస్తున్నాయన్నారు.రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో కలిసి పని చేస్తామన్నారు.బీఆర్ఎస్ ఒంటరిగా వెళితే ఓటమి తప్పదని, వామపక్షాలను కలుపుకొని వెళితే ఆ పార్టీకి లాభం జరుగుతుందన్నారు.బీఆర్ఎస్‌తో పొత్తు ఉన్నాలేకున్నా ఈరాష్ట్రంలో సీపీఐ(ఎం), సీపీఐలు కలిసి బలమున్న స్థానాల్లో పోటీ చేస్తామన్నారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లులక్ష్మీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టిపల్లి సైదులు, కోటగోపి, జిల్లా కమిటీ సభ్యులు చినపంగ నర్సయ్య పాల్గొన్నారు.

మేమంటే...
అందరికీ చులకనే..!

వారంతా ఏండ్లు తరబడి గ్రామపంచాయతీలో సేవలందిస్తున్నారు. సమయపాలనతో సంబంధం లేకుండా ఏ మూలన చెత్తకు పేరుకుపోయిన.. డ్రెయినేజీ పొంగిపోతున్న.. క్షణాల్లో అక్కడ వాలిపోతారు.. ఛీ.. ఛీ.. కంపు అంటూ ఇసడించుకుంటున్నా వారు అవన్నీ పక్కనపెట్టి... ఆ దుర్గంధం తొలగిస్తారు.. జాగ్రత్త లేకున్నా చాలీచాలని జీతంతో దశాబ్దాల తరబడి జీవితం నెట్టుకొస్తున్నారు.. వారంతా ఎవరో కాదు.. గ్రామపంచాయతీ కార్మికులు.

- కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె
- కంపు కొడుతున్న పల్లెలు

నవతెలంగాణ -బొమ్మలరామరం

పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమించే పారిశుధ్య కార్మికుల పరిస్థితి దయనీయంగా మారింది. అసలే అరకొర వేతనాలు. అవి కూడా సకాలంలో అందకపోవడంతో ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. రెండు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ కష్టంగా మారిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేసిన పనికి సకాలంలో వేతనాలు చెల్లించకపోవడంతో విధులు బహిష్కరించి ఆందోళన బాట పట్టారు.ఊరు జనం లేవకముందు.. ఊరంతా శుభ్రం చేసి.. రోడ్లు, డ్రెయినేజీలు శుభ్రం చేస్తున్న తమ గురించి పట్టించుకునే నాథుడే లేడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బొమ్మలరామారం మండలంలోని 34 గ్రామపంచాయతీలు ఉన్నాయి. మొత్తం 150 మంది కార్మికులు పనిచేస్తున్నారు.ప్రస్తుతం గ్రామపంచాయతీలో పని చేస్తున్న కార్మికులకు సగటున రూ.7 వేల వేతనమిస్తున్నారు. గ్రామాల పరిశుభ్రత కోసం ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం వరకు పనిచేస్తున్న తమకు పనికి తగిన వేతనం చెల్లించలేక పోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సీఎం కేసీఆర్ పారిశుధ్య కార్మికులకు జీతాలు పెంచడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని మాటిచ్చారు కానీ అమలు చేయడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి తమకు కనీస వేతనాలు చెల్లించాలని కోరుతున్నారు.



కంపుకొడుతున్న పల్లెలు

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. గ్రామపంచాయతీలో కార్మికులు తమ సేవలకు తాత్కాలికంగా స్వస్తి చెప్పడంతో మురుగు కాల్వలు, రోజులు తరబడి చెత్తను తరలించకపోవడం వల్ల కంపు కొడుతున్నాయి.. బహిరంగ ప్రదేశాల్లో చెత్తకుప్పలుగా పేర్కొంది. గ్రామపంచాయతీలో చెత్త ట్రాక్టర్లు రాకపోవడం వల్ల అపరిశుభ్రత తాండవిస్తోంది. అసలే సీజనల్ కాలం వ్యాధులు ప్రబలుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందిస్తుందో..లేదో వేచి చూడాలి.కార్మికులు సమ్మెలో ఉండడంతో ప్రజలు చెత్తను రోడ్లపై పారేస్తున్నారు. మండలంలోని చీకటిమామిడి గ్రామంలో ప్రతి సోమవారం అంగడి అవుతుంది. మండల కేంద్రంలో శనివారం అవుతుంది. ఎక్కడ వేసిన చెత్త అక్కడే ఉండడంతో, కుళ్లిపోయి వాసన వస్తుంది. దీనికి తోడు పందులు, కుక్కలు, కుప్పలను చిందరవందంగా చేస్తున్నాయి. దోమలు,ఈగలు వ్యాప్తిస్తుండడంతో సీజనల్ వ్యాధులు మరింత ఉధృత్వమయ్యే ఛాన్స్ ఉన్నట్టు డాక్టర్లు చెబుతున్నారు. డెంగ్యూ మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు విజృంభిస్తాయి అని చెబుతున్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె -సిద్దంగి యాదగిరి, కార్మికుడు



సమస్యలను పరిష్కరించే వరకూ నిరవధిక సమ్మె కొనసాగుతుంది. గతంలో సమ్మె చేసిన న్యాయం జరగలేదు. అందుకే తిరిగి సమ్మెకు దిగాం. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.

ఎట్ల బతకాలి-కోరబోయిన అండాలు




రెండు నెలల వేతనాలు రావాల్సి ఉంది. సకాలంలో చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారింది. అధికారులు, ప్రజాప్రతినిధులకు చెప్పినా స్పందిస్తలేరు. సకాలంలో వేతనాలు ఇవ్వాలి.

ఆర్థికంగా ఇబ్బందులే -కొండమడుగు బాలయ్య



పారిశుధ్య కార్మికుల్లో అందరూ నిరుపేద కుటుంబాలకు చెందిన వారే.. కొందరు వితంతువులు కూడా ఉన్నారు. వీరికి ప్రభుత్వం ఇచ్చే వేతనం తప్పా... ఇతర ఆదాయమార్గాలు లేవు. రెండు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారింది. కార్మికులు విధులు బహిష్కరించడంతో ఎక్కడ కుప్పలు అక్కడే దర్శనమిస్తున్నాయి.

పంచాయతీ కార్మికులు సమస్యలు పరిష్కరించాలి
సీఐటీయూ మండల కన్వీనర్ ర్యాకల శ్రీశైలం



గ్రామపంచాయతీ కార్మికులు లేకపోతే గ్రామాలు శుభ్రంగా ఉండవు.జీతాలు పెంచాలని ధర్నాలు చేస్తున్న,ప్రభుత్వం వారికి కనీసం వేతనాలు చెల్లించడం లేదు. ప్రభుత్వం జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని ఎత్తివేయాలి. 11 వ పీఆర్‌సీలో నిర్ణయించినట్లుగా కనీసం వేతనం కింద రూ.19500 చెల్లించాలి.

అక్రమ వెంచర్లను నిషేధిత జాబితాలో చేర్చాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

మున్సిపాలిటీ పరిధిలో 50 ఎకరాలలోఅక్రమంగా నూతనంగా ఇటీవల ఏర్పాటుచేసిన వెంచర్లను నిషేధిత జాబితాలో చేర్చాలని మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ కస్తాల శ్రావణ్‌కుమార్, మూడో వార్డు కౌన్సిలర్ కోతి సంపత్‌రెడ్డి, 23వ వార్డు కౌన్సిలర్ జక్కుల వీరయ్య అన్నారు.సోమవారం వారు విలేకర్లతో మాట్లాడారు.ఈ వెంచర్లు ఏర్పాటు చేసి ప్లాట్లు అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఇటువంటి వెంచర్లు ఏర్పాటు చేయడం వల్ల మున్సిపాలిటీకి రావాల్సిన 10 శాతం భూమి రాకపోవడంతో మున్సిపాలిటీ రూ.కోట్ల ఆదాయాన్ని కోల్పోవాల్సి వస్తుందన్నారు.వెంచర్లకు డీటీసీపీ అనుమతులు లేకపోవడంతో కొనుగోలుదారులకు ఇండ్లు కట్టుకునే అవకాశం లేకుండా పోతుందన్నారు.మళ్లీ అనుమతుల కోసం వేల రూపాయల డబ్బులు ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు.ఈ వెంచర్ల గురించి గతంలో మున్సిపల్ కమిషనర్‌కు, అడిషనల్ రెవెన్యూకలెక్టర్‌కు ఇప్పటికే ఫిర్యాదు చేశామని స్పందించిన మున్సిపల్ కమిషనర్ వెంచర్లలో జేసీబీ సహాయంతో హద్దురాలను తొలగించాడన్నారు. వెంచర్లలో లక్షల రూపాయల కుంభకోణం జరుగుతుందని తెలిపారు.ఈ విషయమై కలెక్టర్‌కు, సీడీఎంకు ఫిర్యాదు చేస్తామన్నారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ వెంచర్ల లో ప్లాట్లు అమ్మకాలు ,కొనుగోలు జరగకుండా సంబంధిత సబ్ రిజిస్టర్ కార్యాలయానికి నోటీసు ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో పేదలు ఎక్కువగా నష్టపోవాల్సి వస్తుందన్నారు.

స్కూల్ స్వీపర్లను క్రమబద్ధీకరించాలి

- హైకోర్టు ఉత్తర్వులు అమలు చేయాలి
- సీఐటీయూ రాష్ట ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లా పరిషత్, మండల పరిషత్ స్కూల్లో 50, 60 సంవత్సరాల నుండి స్కూల్ స్వీపర్లు పనిచేస్తూ దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని వారిని వెంటనే క్రమబద్ధీకరించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 33 రోజుల రిలే నిరాహార దీక్షల సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న ఏజీవోకు సంబంధం లేకుండా నెలకు రూ.1,623 వేతనం చెల్లిస్తున్నందుకు ప్రభుత్వం సిగ్గుపడాలని విమర్శించారు. కొంతమందికి జీవో నెంబర్ 180 ప్రకారం రూ. 4000 రూపాయలు ఇస్తున్నారు. ఏదో ఒక నాటికి మంచి రోజులు వస్తాయని ఆశతో స్వీపర్లు వెట్టి చాకిరి చేస్తున్నారని తెలిపారు. హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని, స్వీపర్ల న ్ వ ం న ్ య ల న ం పరిష్కరించాలని కోరారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన అనేక ఉద్యమాల్లో స్కూల్ స్వీపర్లు కూడా సమశీలంగా పాల్గొన్నారని గుర్తుచేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ స్కూల్ స్వీపర్లందరిని బేషరతుగా రెగ్యులర్ చేయాలని స్కూల్ స్విపర్‌లందరికీ కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్కూల్ స్వీపర్లందరినీ ఫుల్ టైం స్వీపర్లుగా గుర్తించాలన్నారు. 61 సంవత్సరాలు నిండిన వారికి జీవో నెంబర్ 45 ప్రకారం 15 లక్షల రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని, నెలకు రూ. 10,500 పెన్షన్ ఇవ్వాలని కోరారు.ఈ ధర్నా కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, పంచాయతీరాజ్ స్కూల్ స్వీపర్స్ యూనియన్(సీఐటీయూ)జిల్లా అధ్యక్షులు పనస నరసింహగౌడ్, ప్రధాన కార్యదర్శి ఎండీ. హనీఫ్, మహిళా అధ్యక్షురాలు పూలమ్మ నాయకులు ఎల్లయ్య, లింగయ్య, వెంకటనారాయణ, సోమలింగమ్మ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



పుట్టిన బిడ్డకు వెంటనే తల్లిపాలు పట్టించాలి

- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్



పుట్టిన బిడ్డకు వెంటనే తల్లిపాలు పట్టాలని కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖలతో ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు నిర్వహించే ప్రపంచ తల్లిపాల వారోత్సవ కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలు ఎంత ముఖ్యమో వివరించాలని, తల్లిపాల సంస్కృతిని పరిరక్షించాలని తెలిపారు. జిల్లాలో 5016 మంది గర్భిణులు నమోదై ఉన్నారన్నారు. గర్భిణులు, బాలింతలకు తల్లులకు తల్లి పాల ప్రాముఖ్యతపై ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులలో పోస్టర్లు, ఛార్టర్స్ ద్వారా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతను తెలిపే బ్రోచర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారి అన్నపూర్ణ, జిల్లా డిప్యూటీ వైద్యాధికారి డాక్టర్ యశోద, సిడిపివోలు, సూపర్వైజర్లు, అధికారులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కేతపల్లి

కేతపల్లి మండలం కేంద్రానికి చెందిన పసల ఆరోగ్యం అనారోగ్యంతో మృతి చెందారు. కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వేదాసు శ్రీధర్ సోమవారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కేతపల్లి మండల ఎంపీపీ పెరుమళ్ళ శేఖర్, ముస్లిం మైనార్టీ సెల్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ యూసుఫ్ జానీ, గ్రామశాఖ అధ్యక్షుడు ముత్తయ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గుండా జలంధర్‌రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ గుణగంటి రాజుగౌడ్, నకిరేకల్ టౌన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ముద్దం విజయ్, నకిరేకల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జ్యోతి బస్, యూత్ కాంగ్రెస్ నాయకులు నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఈనెల 2న అతిథి ఆధ్యాపకులకు ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో తాత్కాలిక ప్రాతిపదికన టీజీటీ, పీజీటీ సాంఘిక శాస్త్రం, గణితం ఆంగ్లంలో బోధించుటకు అతిథి ఆధ్యాపకుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు ఆర్‌సీఓ అరుణకుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన వారు ఆగస్టు 2వ తేదీన నల్లగొండ పట్టణంలోని గందవారిగూడెం రోడ్డులో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకులపాఠశాలలో నిర్వహించే డెమోకు హాజరు కావాలని తెలిపారు. డిగ్రీ, పీజీలో 50 శాతం మార్కులు కలిగి ఉండాలని బీఈడీ విధిగా కలిగి ఉండాలని తెలిపారు.

ప్రమాదాలకు నిలయం వేములపల్లి మండల కేంద్రం

- సర్వీస్ రోడ్ లేక నిత్యం ప్రమాదాలు
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు

నవతెలంగాణ-వేములపల్లి



అధికారుల, పాలకుల నిర్లక్ష్యం మండల కేంద్రంలోని ప్రజలకు శాపంగా మారింది. అసంపూర్తి పనులతో మండల కేంద్రంలో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. మండల కేంద్రానికి చెందిన ఎంతోమంది అభాగ్యులు ప్రాణాలు కోల్పోగా గాయాల పాలై క్షతగాత్రులుగా మిగిలిపోయారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలో అద్దంకి నార్కట్‌పల్లి రహదారి నిర్మించి దశాబ్దాలు పూర్తవుతున్నప్పటికీ సర్వీస్ రోడ్డుగాని, డ్రైనేజీ నిర్మాణం గానీ చేపట్టలేదు. ఇరుకు రోడ్డు కావడంతో రోడ్డు దాటుతున్న ప్రజలను వాహనాలు ఢీ కొట్టడంతో ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. ఎన్నోమార్లు అధికారులకు, పాలకులకు సర్వీస్ రోడ్ నిర్మించాలని విన్నవించినప్పటికీ పట్టించుకునేవారు కరువయ్యారని స్థానికులు వాపోతున్నారు. ఇటీవల కాలంలో ప్రమాదాల సంఖ్య పెరగడంతో మండల కేంద్రంలోని ప్రజలు రోడ్డు ఎక్కాలంటేనే భయపడుతున్నారు. ఒక నెలలోని ముగ్గురు చనిపోగా ఎంతో మంది గాయాలపాలై ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు మండల కేంద్రంలోని ప్రమాదాలు నివారించాలని, తక్షణమే డ్రెయినేజీ, సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

సర్వీస్ రోడ్ లేక ప్రమాదాలు జరుగుతున్నాయి

సైదమ్మ వేములపల్లి

మండల కేంద్రంలో రహదారి నిర్మించి ఎన్నో సంవత్సరాలు అవుతుంది. ఇప్పటివరకు సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయలేదు. రోడ్డుపై వెళ్తున్న వారిని వాహనాలు ఢీకొట్టడంతో చాలామంది చనిపోతున్నారు. వెంటనే సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలి.

'హంతకులను కఠినంగా శిక్షించాలి'

నవతెలంగాణ-మిర్యాలగూడ



విజయవాడకి చెందిన న్యాయవాది విఠల్ బాబుని హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలని ఇండియా లాయర్స్ యూనియన్(ఐలు) జిల్లా సహాయ కార్యదర్శి ఎండీ.ఇబ్రహీం డిమాండ్ చేశారు. విజయవాడలో ప్రాక్టీస్ చేస్తున్న విఠల్ ప్రకాశం జిల్లా అద్దంకి కోర్టులో వాయిదా చూచుకొని ఇంటికి వెళుతున్న విఠల్‌ని హత్య చేయడం దుర్మార్గం అన్నారు. కేంద్ర, రాష్ట్ర విధానాల వల్ల న్యాయ వాదులకు రక్షణ కరువైందని తెలిపారు. తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకోరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పరమేష్, వెంకట్‌రెడ్డి, కళ్యాణ్, కరుణాకర్, రాజేష్, వెంకన్న, యల్లయ్య, భవాని తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-మిర్యాలగూడ

లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో ఈనెల ఒకటి నుంచి 15వ తేదీ వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ అధ్యక్షులు కర్నాటి రమేష్ తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరం ఈనెల 1న ఉదయం 9 గంటలకు సీనియర్ వైద్యులు డాక్టర్ టీ.శరత్‌బాబు ప్రారంభిస్తారని తెలిపారు. వైద్య శిబిరం ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నంది పహాడ్ రోడ్డులో గల రాజా మటన్ షాప్ ఎదురుగా లయన్ డాక్టర్ జాడీ రాజు వైద్యశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. లయన్స్ క్లబ్ 49 సంవత్సరాలు పూర్తి చేసుకుని 50 సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని మిర్యాలగూడ పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ మాశెట్టి శ్రీనివాస్, (డైమండ్) లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ సిజేఎస్ఎస్ అధ్యక్షులు కోల సైదులు ముదిరాజ్, మిట్టపల్లి భాస్కర్, శ్యామ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ జిల్లాకు ఇద్దరు నూతన డీఎస్పీలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లాకు బదిలీపై ఇద్దరు నూతన డీఎస్పీల వచ్చారు. నల్లగొండ సబ్ డివిజన్‌లో పని చేస్తున్న వీ.నరసింహరెడ్డి, సిటి సైబర్ క్రైమ్‌కి బదిలీ కాగా ఆయన స్థానంలో రాచకొండ సీపీ పరిధిలో సీఐగా పనిచేస్తున్న ఎం.శ్రీధర్‌రెడ్డిని పదోన్నతిలో భాగంగా నల్లగొండ సబ్ డివిజన్ డీఎస్పీగా ప్రభుత్వం నియమించింది. అదేవిధంగా సూర్యాపేట రూరల్ సీఐగా పనిచేస్తున్న బీ.సోమ నారాయణ సింగ్‌ను పదోన్నతిలో భాగంగా నల్లగొండ స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీగా నియమించింది. కాగా వారు ఇరువురు సోమవారం పదవి బాధ్యతలను స్వీకరించారు. నల్లగొండ జిల్లాకు నూతన డీఎస్పీలుగా బాధ్యతలు స్వీకరించిన శ్రీధర్‌రెడ్డి, సోమ నారాయణ సింగ్‌లు జిల్లా ఎస్పీ కే.అపూర్వరావు ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-చండూర్



చండూరు మండలానికి చెందిన సుమారు 15 లక్షలు విలువగల చెక్కులను 41 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సోమవారం స్థానిక గెస్ట్ హౌస్‌లో పంపిణీ చేశారు. యువత విద్యతోపాటు క్రీడారంగంలో రాణించాలని ఉద్దేశంతో ఎమ్మెల్యే తనయుడు కూసుకుంట్ల శ్రీనివాసరెడ్డి చండూరు పట్టణంలో గల యూత్ సభ్యులకు స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మునుగోడు నియోజకవర్గంలో రెసిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేసినందుకు మునుగోడు ప్రజల తరపున సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పల్లె కళ్యాణి రవికుమార్, మున్సిపల్ చైర్మెన్ తోకల చంద్రకళ వెంకన్న, పట్టణ అధ్యక్షుడు భూతరాజు దశరథ, కౌన్సిలర్ కోడి వెంకన్న, అనేపర్తి శేఖర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బొమ్మరగొని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

తల్లిపాల వారోత్సలను జయప్రదం చేయాలని సీడీపీఓ మమత కోరారు. తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా సోమవారం తల్లిపాల వారోత్సలపై మండలంలోని బండమీదిగూడెం సెక్టార్, యాదగిరి పల్లి-1 అంగన్వాడీ కేంద్రంలో, బండమీదిగూడెం సెక్టార్ టీచర్లకు, ఆశాలకు, ఏఎన్ఎంలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూపర్వైజర్‌లు, అంగన్వాడీ టీచర్లు షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈనెల ఏడో తేదీ వరకు వారోత్సవాలు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పీ.రేవతి, కవిత, ఆశాలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

భూసారం పెంచితే ఎరువుల అవసరం ఉండదు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రైతులు భూమిలో భూసారం పెంచేందుకు తొలకరి పంటగా పచ్చి రొట్టె, జిలుగు పంటలను వేసి భూసారాన్ని పెంచుకోవాలని తద్వారా పంటలకు ఎరువుల వాడకం తగ్గించవచ్చని మండల వ్యవసాయ అధికారి ఎడవల్లి గిరిప్రసాద్ పేర్కొన్నారు. పంటల నమోదు తనిఖీలో భాగంగా ఔరవాణి రెవెన్యూ గ్రామంలో పంటల సర్వే నిర్వహించారు. వరి, పత్తి చేలలో చేపట్టవలసిన అంతర కృషి, ఎరువుల యాజమాన్యం గురించి రైతులకు వివరించారు. రైతులు వ్యవసాయ అధికారులు సూచించిన విధంగా పంట సాగు చేస్తే తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడిని పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ విజయలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

2 నుండి స్లాట్ బుకింగ్ ప్రారంభం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లాలోని వికలాంగుల సదరం సర్టిఫికెట్ పొందేందుకు ఈనెల 2 నుండి స్లాట్ బుకింగ్ ప్రారంభమవుతుందని డీఆర్‌డీఓ పీడీ కాళిందిని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వికలాంగులు సమీప మీ సేవలో ముందస్తుగా స్లాట్ పొంది, మీసేవ రసీదులో సూచించబడిన తేదీలలో జిల్లా ఆస్పత్రిలో నిర్వహించే వైకల్య వైద్య నిర్ధారణ పరీక్షకు హాజరు కావాలని తెలిపారు. వచ్చేనెల 3, 8, 22, 29, 31, తేదీలలో శారీరక వైకల్యం కలవారు, 10వ తేదీన బుద్ధిమాంద్యం, మానసిక రుగ్మత గలవారు, 9, 17వ తేదీన కంటి రుగ్మత కలవారు, 16, 24న వినికిడి సమస్య కలవారు ఉదయం 10 నుంచి 1 గంటల వరకు ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్వహించే సదరం క్యాంపుకు హాజరు కావాలని పేర్కొన్నారు.




విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడండి

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

వానాకాలంలో గ్రామాల్లో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని విద్యుత్‌శాఖ అధికారులకు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సూచించారు. సోమవారం నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల విద్యుత్‌శాఖ అధికారులతో నార్కట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలపై స్థానిక ప్రజాప్రతినిధులు తెలియజేసిన సమస్యలపై క్షేత్ర స్థాయిలో పర్యటించి నివేదిక అందజేయాలని, విద్యుత్ అంతరాయం, సాంకేతిక కారణాలు లేకుండా చూడాలని, ప్రజానీకానికి మెరుగైన విద్యుత్ సరఫరా చేసేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, ఏడీఈలు శ్రీకాంత్, సత్యనారాయణ, ఏఈలు చంద్రశేఖర్, నర్సింహా, రవీందర్‌రెడ్డి, కుమార్, సాయి గణేష్, గ్యాబియర్ పాల్గొన్నారు.



శరవేగంగా అభివృద్ధి పనులు

- నెల చివరిలో కేసీఆర్ పర్యటన
- మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణ సుందరీ కరణలో భాగంగా రూ. 1100 కోట్లతో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతూ పనులు చివరి దశకు చేరుకున్నాయని మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి తెలిపారు. సోమవారం మున్సిపల్ సమావేశ మందిరంలో పాలకవర్గంతో మున్సిపల్ సాధారణ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులు త్వరలోనే పూర్తవుతాయని, ఈనెల చివరిలో ముఖ్యమంత్రి కేసీఆర్ నల్లగొండలో పర్యటిస్తారని పేర్కొన్నారు. పట్టణంలోని వార్డుల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ముఖ్యమంత్రిని కోరగా వార్డుకు కోటి రూపాయలు చొప్పున మంజూరు చేస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారని తెలిపారు. శిథిలావస్థ భవనాలు తొలగించారని, భారీ వర్షాలు వచ్చినా సిబ్బంది అందుబాటులో ఉంటారని, ప్రజలు అత్యవసరమైతే టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు లేవనెత్తిన డ్రెయినేజీలు, రోడ్లు, వీధిలైట్లు, కుక్కల బెడద సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ. రమణచారి తెలిపారు. ఈ సమావేశంలో వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఈఈ రాములు, మున్సిపల్‌శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎవరికీ మినహాయింపు లేదు...

- జిల్లా అధికారులు మాత్రమే ప్రజావాణికి హాజరుకావాలి
- అత్యవసరమైతే పర్మిషన్ తప్పనిసరి
- 10.30 గంటల నుండి అందుబాటులోకి రావాలి
- జిల్లా కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లా కలెక్టరేట్ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు మాత్రమే హాజరుకావాలని, ఎవరికీ మినహాయింపు లేదని, అత్యవసరమైతే పర్మిషన్ తప్పనిసరి తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ. కర్ణన్ జిల్లా అధికారులకు స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారమే వివిధ శాఖల జిల్లా అధికారులకు సందేశాన్ని పంపారు. ప్రతి ఒక్క జిల్లా అధికారి ఉదయం 10.30 గంటల నుండే ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. అర్జీదారులు నేరుగా జిల్లా అధికారులను కలుస్తారని, సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. అక్కడ సమస్యలు పరిష్కారం కానీ ఎడల తన వద్దకు పంపాలని సూచించారు. జిల్లా నలుమూలల నుండి వివిధ సమస్యలపై వచ్చే అర్జీదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి సమస్యలను పరిష్కరించే విధంగా జిల్లా అధికారులంతా ఒకే చోట ఆసీనులయ్యే విధంగా కలెక్టర్ ఏర్పాటు చేయించారు. కాగా ఎన్నడు ప్రజావాణికి హాజరుకాకుండా తమ సిబ్బందిని పంపిస్తూ ఇంతకాలం కాలయాపన చేసిన జిల్లా అధికారులు ఇకనుండి ప్రజావాణికి జిల్లా అధికారులే హాజరుకావాలని కలెక్టర్ చెప్పడంతో తలలు పట్టుకుంటున్నారు.



సమన్వయంతో పనిచేసి సమస్యలను పరిష్కరించాలి..

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అర్జీలను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అధికారులను సమావేశ పరిచి అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్‌తో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను ఆయా శాఖల అధికారులు తక్షణం పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, శాఖల మధ్య అంతర్గత సమస్యలుంటే పరిష్కరించుకోవాలని అన్నారు. ప్రజావాణిలో ప్రజల నుండి అందిన పిర్యాదులు స్వీకరించి సంబంధిత జిల్లా అధికారులకు ఎండార్స్ చేస్తూ సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, సర్వే ల్యాండ్ రికార్డ్స్‌శాఖ, వికలాంగుల పెన్షన్‌లు, బీసీ, మైనార్టీ, ఎస్సీ కార్పొరేషన్ శాఖలకు సంబంధించి అర్జీలు అందజేశారు.

అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

నల్లగొండ మున్సిపాలిటీలో జరిగే అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపాలిటీ, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్, ఎస్‌పీడీసీఎల్ అధికారులతో మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రగతిపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ మున్సిపాలిటీ ప్రారంభమైన నాటి స్థితిగతులు ఏమిటి, ప్రస్తుత జనాభా ఎంత, పట్టణ పరిధి ఎంతవరకు విస్తరించి ఉన్నది తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నుడా ఏర్పడ్డాక జరిగిన పనుల వివరాలను తనకు పంపించాలని అధికారులను కోరారు. నల్లగొండ పట్టణ సుందరీకరణలో భాగంగా చేస్తున్న పనులు ప్రగతి వివరాలు ఒక్కొక్కటిగా అడిగి తెలుసుకున్నారు. సెప్టెంబర్ 2023 నాటికి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలన్నారు. వర్షాలు వస్తున్నందున అవసరమైన పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలన్నారు. ఐటీ టవర్ పనులు త్వరితగతన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఎన్ని పనులు జరిగాయి, ఎంత బడ్జెట్ కేటాయించారు. తదితర వివరాలు తనకు నివేదిక రూపంలో అందించాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రమణాచారి, పబ్లిక్ హెల్త్ ఈఈ సత్య నారాయణ, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్‌లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగులపై వేధింపులు ఆపాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండపల్లి సత్తయ్య

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నారాయణపేట జిల్లా మద్దూరు సీడీపీఓ అంగన్వాడి ఉద్యోగుల పట్ల వేధింపులు ఆపాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపెల్లి సత్తయ్య కోరారు. సోమవారం నల్లగొండ సీడీపీఓ ఆఫీస్‌లో సీనియర్ అసిస్టెంట్ బాసిత్‌కు తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) నల్లగొండ ప్రాజెక్ట్ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ బీఎల్ఓ డ్యూటీలు ఇతర సందర్భాల్లో నారాయణపేట జిల్లా మద్దూర్ సీడీపీఓ వేధింపులకు గురి చేస్తూ నలుగురిని టెర్మినేట్ చేయడం, 100 మంది వరకు మెమోలు ఇవ్వడం విచారకరమన్నారు. సీడీపీఓపై చర్య తీసుకోవాలని, జూలై 10న కలెక్టరేట్ వద్ద ధర్నా సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి ఇచ్చిన హామీ అమలు చేయకుండా తిరిగి సీడీపీఓ అంగన్వాడీ ఉద్యోగులను వేధింపులకు గురి చేయడం సరికాదన్నారు. మద్దూరు సీడీపీఓ ఆగడాలపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలుపుతున్నామని, ఆమెపై చర్య తీసుకొని ఎడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే. విజయలక్ష్మి, నల్లగొండ ప్రాజెక్టు నాయకులు మని రూప, పాదూరు లక్ష్మి, భారతి, రత్న, భవాని, తదితరులు పాల్గొన్నారు.

మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

నవతెలంగాణ-మిర్యాలగూడ

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం పడుతాయని వన్ టౌన్ సీఐ రఘువేందర్ అన్నారు. 184వ ప్రపంచ ఫోటోగ్రఫీ డే సందర్భంగా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం క్లియో స్పోర్ట్స్ స్టేడియంలో కబడ్డీ, క్రికెట్, బ్యాట్మెంటన్ ఉమ్మడి జిల్లా క్రీడల పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ నెంబర్ మోషన్ ఆలీ, ఫోటోగ్రాఫర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రి ఏలియాస్, జిల్లా అధ్యక్షుడు శ్రీమన్నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు నక్క శ్రీను, కృష్ణ, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సిరిమల్లె వెంకన్నగౌడ్, పందిరి లక్ష్మణ్, బంటు నాని, సంతోష్, వసంతచారి, పగిళ్ల వెంకన్న, కర్ర శ్రీనివాస్‌రెడ్డి, ఎండీ.యూసఫ్, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

'బాధితులకు సత్వర న్యాయం చేయాలి'

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



బాధితులకు సత్వర న్యాయం జరిగేలా విధంగా చూడాలని జిల్లా ఎస్పీ అపూర్వరావు సంబంధిత పోలీసు అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌కు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 45 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యలపైన పిర్యాదులు వచ్చినట్టు తెలిపారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా, ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు.

మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే లింగయ్య

నవతెలంగాణ-చిట్యాలటౌన్



అన్ని వర్గాల ప్రజల, మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం చిట్యాలలోని ముప్ప మల్లారెడ్డి ఫంక్షన్ హాల్‌లో 45 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వీఆర్ఏలను వివిధ శాఖలలో సర్దుబాటు స్థిరీకరణ చేసి క్రమబద్ధీకరించాలని సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యని చిట్యాల మండల వీఆర్ఏలు సన్మానించారు. అనంతరం చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన 14 మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జెడ్పీటీసీ సుంకరి దనమ్మ యాదగిరి, తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్, ఎంపీపీ కొలను సునీత వెంకటేష్, వైస్ ఎంపీపీ మర్ల అలివేలు రాంరెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ కూరెళ్ళ లింగస్వామి, డిప్యూటీ తహసీల్దార్ రాగ్యానాయక్, ఆర్ఐ మల్లికార్జునరావు, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, పందిరి గీత రమేష్, సిలివేరు మౌనిక శేఖర్, కో ఆప్షన్ సభ్యులు పాటి మాధవరెడ్డి, నాయకులు మెండేసైదులు, పొన్నం లక్ష్మయ్య, జీట్ట చంద్రకాంత్, గుండేబోయిన సైదులు, రంగా వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



తిప్పర్తిలో..

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లాకార్యదర్శి కంభంపాటి శంకర్ డిమాండ్ చేశారు. సోమవారం గ్రామపంచాయతీ కార్మికుల 26వ రోజు సమస్య సందర్భంగా తిప్పర్తి మండలం ఎంపీడీవో ఆఫీస్ ముందు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు శంకర్ మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మన్నెం బిక్షం, సీఐటీయూ తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్, తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ తిప్పర్తి మండల అధ్యక్ష, కార్యదర్శులు కంచర్ల జానయ్య, పాలడుగు చంద్రయ్య, మైనం మల్లయ్య, మరియమ్మ, ఖలీల్, చిట్టిమల్ల బిక్షం, నాగరాజు, నర్సింహ, పర్శరాములు, అంజయ్య, పీ.సైదులు, లచ్చయ్య, దుప్పలపల్లి చంద్రయ్య, కాసాని సైదులు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



నాంపల్లిలో..

చండూర్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిశీలించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె 26వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మోగదాల



చండూరులో..

వెంకటేశం, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహా కార్యదర్శి జేరిపోతుల ధనంజయ, గ్రామపంచాయతీ వర్కర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఏర్పుల సైదులు, నాంపల్లి శంకరు, బొమ్మరైన పుష్పలత, లక్ష్మమ్మ, శంకరయ్య, నరసింహ, ధనమ్మ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె సోమవారంతో 26వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా పచ్చి గడ్డి తింటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ యూనియన్ సీఐటీయూ మండల నాయకులు నాంపల్లి నరేష్, గాదెపాక మరియమ్మ వెంకటయ్య, హరికృష్ణ, గణేష్ రవి, జైపాల్‌రెడ్డి, ఉశయ్య, ఈరమ్మ, పార్వతమ్మ అరుణ, సైదమ్మ బిక్కు. మమ్మద్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

అమరుల ఆశయ సాధన కోసం కృషి చేయాలి

నవతెలంగాణ-నకిరేకల్

అమరుల ఆశయ సాధన కోసం కృషి చేయాలని న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు అంబటి చిరంజీవి పేర్కొన్నారు. సోమవారం న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు లింగన్న 4వ వర్ధంతి సందర్భంగా స్థానిక యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పుట్ట సత్యం, పుట్ట కళమ్మ, జనపాటి దేవయ్య, పసుపులేటి సోమయ్య, పిట్టల అరుణ్, అంబటి శ్రీనాథ్, సాయిలు పాల్గొన్నారు.

తక్కువ లాభాలతో సరుకులను విక్రయించాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నవతెలంగాణ ఎఫెక్ట్

తక్కువ లాభాలతో సరుకులు విక్రయించాలని అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ అన్నారు. నవతెలంగాణ దినపత్రికలో ఈనెల 19న "పత్తాలేని ధరల పర్యవేక్షణ కమిటీ " ప్రచురితమైన కథనానికి స్పందించిన జిల్లా పౌరసరఫరాల అధికారులు, జిల్లా అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం ధరల పర్యవేక్షణ కమిటీతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కమిటీ సభ్యులకు పలు సలహాలు సూచనలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ లాభాలు తీసుకొని వియోగదారులకు సరుకులు నివిక్రయించాలని ఆదేశించారు. నిత్యవసర సరకులు ఎంఆర్‌పీ రేట్ల కంటే ఎక్కువ ధరలకు విక్రయించ కుండా తక్కువ లాభాలు తీసుకుని విక్రయించాలని వర్తక సంఘం ప్రతినిధులకు సూచించారు. సామాన్యుడికి భారంగా మారుతున్న నిత్యవసర సరకుల విషయంలో అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.షాపుల్లో నిత్యావసర సరకుల స్టాక్,రేట్ల పట్టిక ప్రదర్శించాలని ఆయన ఆదేశించారు. కూరగాయల్లో ముఖ్యంగా టమాటా, పచ్చిమిర్చి, ఉల్లిగడ్డల కొనుగోలులో దళారీ వ్యవస్థని పూర్తిగా అడ్డుకోవాలని, విధిగా కూరగాయల వ్యాపారులు రేట్లను ప్రదర్శించి కూరగాయలు విక్రయించాలన్నారు. మున్సిపాలిటీ, పౌసరఫరాల, ఆహార తనిఖీ, తునికల కొలతల అధికారులు



బృందం గా తనిఖీలు చేయాలని ఆదేశించారు. నిత్యవసర వస్తువులలో భాగంగా అన్ని రకాల వస్తువులను సామాన్యులకు కొనుగోలు చేసుకునేలా ధరలను నియంత్రించడానికి జిల్లాలో ధరల పర్యవేక్షణ కమిటీ తగిన చర్యలు తీసుకోవాలని అందుకు అధికారులు తమ వంతు సహకారం అందించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరపరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల డీఎం నాగేశ్వరరావు, వ్యవసాయశాఖ జేడీ సుచరిత, జిల్లా ఉద్యానశాఖ అధికారి సంగీతలక్ష్మి, మార్కెటింగ్ ఏడీ. శ్రీకాంత్, డీసీఐసీ కన్వీనర్ సిహెచ్. గురువయ్యా, డీసీసీ అధ్యక్షులు ఏ. హిమగిరి, వర్తక సంఘం ప్రతినిధులు కే.రవికుమార్, ఆర్.సత్యనారాయణ, పీ.ప్రసాద్, రేషన్ షాప్ డీలర్లు, వైద్యుల సత్యనారాయణ, సిహెచ్. జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరికలు

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ



బీఆర్ఎస్ సర్కార్ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గులాబీ తీర్థం పుచ్చుకుంటున్నారని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చందంపేట మండలం చిత్రయాల గ్రామానికి చెందిన 20 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాలను కప్పి తమ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముత్యాల సర్వయ్య రైతు బంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు దొందేటి మల్లారెడ్డి, బోయపల్లి రాములుగౌడ్, అప్పల రామలింగం, గుండె వెంకటయ్య, ఎరుకలి సత్యనారాయణ, నల్లగంటి కొండల్, చాట్ల ప్రశాంత్, కకునూరి బచ్చయ్య పాల్గొన్నారు.



సీఐని కలిసిన సమాచారహక్కు వికాస సమితిసభ్యులు

నవతెలంగాణ-నాగారం



నాగారం సర్కిల్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ శివశంకర్‌ను సమాచార హక్కు వికాస సమితి జిల్లా అధ్యక్షులు గుంటకండ్ల ముకుందరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.ఈ కార్యక్రమంలో సమాచార హక్కు వికాస సమితి తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు కాసర్ల సురేందర్‌రెడ్డి, నియోజకవర్గ కార్యదర్శి చిత్తలూరు యాదగిరి, నాగారం మండల అధ్యక్షులు తీగుళ్ల ప్రశాంత్, కమిటీ సభ్యులు శ్రావణ్,కడారి ప్రశాంత్‌రెడ్డి,చిరిక నరేందర్‌రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో 'ఛలో రాజ్‌భవన్'

నవతెలంగాణ-సూర్యాపేట

రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా, పేద వర్గాలకు చదువును దూరం చేసే నూతన జాతీయ విద్యావిధానం 2020 రద్దు చేయాలని కోరుతూ ఆగస్టు ఒకటిన ఛలో రాజ్ భవన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ తెలిపారు.సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడారు.దేశంలో రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం తీసుకొస్తుందన్నారు.ప్రధాని మోడీ విభజన హామీలు అమలు చేయడం లేదన్నారు.గిరిజన యూనివర్శిటీని కేటాయించడం లేదన్నారు.రాష్టంలో ఉన్నత విద్యను బీజేపీ నిర్లక్ష్యం చేస్తుందన్నారు.ఈ సమావేశంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు అజయ్, నాని, గోపి వినయ్, రాజు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

లిఫ్టు మరమ్మతులకు నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని గుండ్లపల్లిలో నిర్మించిన చౌటపల్లి,మేళ్లచెరువు లిఫ్ట్ ఇరిగేషన్ చిన్న మరమ్మతులకు గురైందని సుమారు రూ.1.50 లక్షలు ఖర్చవుతుందని కాంగ్రెస్ నాయకులు సింగారపు శ్రీను తెలిపారు.సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈనిధులను ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిధుల నుండి ఇవ్వాలని కోరామన్నారు. లిఫ్ట్ నీళ్ల విడుదలైతే సాగర్ నీరు రాకున్నా వేలాది ఎకరాల భూమి సాగవుతుందన్నారు.



యువత స్వయంకృషితో ఎదగాలి

నవతెలంగాణ-సూర్యాపేట

యువత స్వయంకృషితో ఎదిగి వ్యాపార రంగాల్లో రాణించాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు శెనగాని రాంబాబుగౌడ్ అన్నారు. సోమవారం స్థానిక ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల,ఎన్టీఆర్ పార్క్ వద్ద చోట్ ఏర్పాటు చేసిన స్నాకర్స్ జోన్‌షాపును ఆయన ప్రారంభించి మాట్లాడారు.చదువుకొని ఉద్యోగాలు రాని వారు నిరాశ చెందకుండా తమకు అనుకూలంగా ఉన్న రంగాలలో రాణించాలని సూచించారు.అదేవిధంగా షాపులు ఏర్పాటు చేసుకుని జీవనభృతి పొందాలని కోరారు.ఇందుకు తనవంతుగా సహకారం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో షాపు నిర్వాహకులు చోట్, ఉప్పలమధు, శివ,రహీం, రాంరెడ్డి, రావులరాంబాబు, అమర్ తదితరులు పాల్గొన్నారు.

బస్సులు ఎక్కడపడితే అక్కడ ఆపితే కేసులు నమోదు

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఆర్టీసీ బస్సులు అయినా సరే నిర్దేశించిన ప్రదేశాల్లో కాకుండా ఎక్కడపడితే అక్కడ ఆపి పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు సృష్టిస్తున్న డ్రైవర్ల పై కేసులు నమోదు చేస్తామని నేరేడుచర్ల ఎస్సై పరమేష్ అన్నారు.సూర్యాపేట, కోదాడ ఆర్టీసీ డిపోల నుండి నేరేడుచర్ల మీదుగా మిర్యాలగూడ వైపు వెళుతున్న బస్సులు సోమవారం నేరేడుచర్ల పట్టణంలో మిర్యాలగూడ బస్టాప్ వద్ద కాకుండా వేరొక చోట బస్సును డ్రైవర్లు నిలిపారన్నారు. బస్టాప్ వద్ద కాకుండా వేరే చోట నిలపడంతో బస్ డ్రైవర్లను స్టేషన్‌కు తరలించామన్నారు.తాను సంబంధిత డిపో మేనేజర్లతో ఫోన్‌లో మాట్లాడిన తర్వాత ఇటువంటి పునరావృతం కాకుండా చూస్తామని ఇచ్చినహామీ మేరకు కేసు నమోదు చేయలేదన్నారు.





ట్రాక్టర్ కింద పడి ఇద్దరు వ్యక్తులు మృతి

నవతెలంగాణ-అర్వపల్లి

ప్రమాదవశాత్తు పొలం దున్నతుండగా ట్రాక్టర్ డ్రైవర్ అతన్ని కాపాడబోయి మరో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని పరసాయిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని మిడతపల్లి మల్లయ్య (60) పొలం దున్నుతుండగా ట్రాక్టర్ డ్రైవర్ పసుల రామలింగయ్య (55)కు అకస్మాత్తుగా పొలంలో ఫిట్స్ రావడంతో ట్రాక్టర్ అదుపుతప్పింది.ఈ క్రమంలో రామలింగయ్య ట్రాక్టర్ వీల్స్ కింద పడిపోయాడు.అతని కాపాడేందుకు వెళ్లిన మల్లయ్యపై నుండి ట్రాక్టర్ వెళ్లడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందాడు.వారి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఆరాధ్య ఫౌండేషన్ మండల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నూతనకల్

ఆరాధ్య పౌండేషన్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మెన్ తాడోజు శ్రీవాణిశ్రీకాంతరాజు తెలిపారు.సోమవారం మండలకేంద్రంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో మండల అధ్యక్షునిగా రామచంద్రయ్య ఉపా ధ్యక్షునిగా పాల్వాయి పరుశురాం, యూత్ అధ్యక్షులుగా శివకోటి సోమేశ్వర్, ఉపాధ్యక్షులుగా అందెం వెంకట్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆచారి, వెంకన్న, రాము, గుగులోత్ జైపాల్‌నాయక్, నాగేంద్రాచారి, సభ్యులు పాల్గొన్నారు.



స్కూల్ బ్యాగుల పంపిణీ అభినందనీయం

- ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి

నవతెలంగాణ-నూతనకల్

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు 500 మంది విద్యార్థులకు రూ.2.5 లక్షల వ్యయంతో బ్యాగులను పంపిణీ చేయడం అభినందనీయమని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు దామెర శ్రీను అధ్యక్షతన నిర్వహించిన బ్యాగులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడతూ మూడు దశాబ్దాల కింద ఇదే పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ హైదరాబాద్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారన్నారు..ప్రతి విద్యార్థి ఉన్నతలక్ష్యాలను, లక్ష్యసాధన కోసం నిరంతరం కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, సర్పంచ్ కరుణశ్రీగిరిధర్‌రెడ్డి, ఎంపీటీసీ పన్నాలరమా, ఎంఈఓ రాములునాయక్, ఎస్ఎంసీ చైర్మెన్ కళమ్మ, పూర్వవిద్యార్థులు ముక్తాదర్, చురుకంటి పవన్‌రెడ్డి, సుర్కంటి లింగారెడ్డి, డాక్టర్ సూది శేఖర్‌రెడ్డి, గోరుగంటి లీలా, గోరుగంటిఅరుణ, రోటరీ క్లబ్ అధ్యక్షులు జ్యోతిరెడ్డి, రాజగోపాల్, సురేష్‌గుప్తా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తల్లిపాలపై ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను గ్రామస్థాయి వరకు వివరించి తల్లిపాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని మీటింగ్‌హాల్ నందు అదనపుకలెక్టర్ లోకల్ బాడీస్ సీహెచ్ ప్రియాంక, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటొరెడ్డిలతో కలిసి తల్లిపాల వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించి, తల్లిపాల యొక్క ప్రాముఖ్యత గ్రామస్థాయి వరకు వివరించి తల్లిపాలపై సంపూర్ణ అవగాహన కల్పించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని డీడబ్ల్యూఓ జ్యోతిపద్మను ఆదేశించారు.ఆగస్టు రెండవ తేదీన అన్ని మండల సమాఖ్యలతో సమావేశం నిర్వహించి తల్లిపాలపై అవగాహన కల్పించాలని,సమావేశానికి మండల ప్రజాప్రతినిధిని కూడా ఆహ్వానించాలన్నారు.నాల్గో తేదీన వీఓలందరూ తమపరిధిలో గర్భిణులు, యువతులకు సమావేశం నిర్వహించిన తల్లిపాల ఉపయోగాలను వివరించాలన్నారు.ఈ కార్యక్రమాలన్ని ఎంపీడీవో పర్యవేక్షించాలని, మెడికల్ సిబ్బంది మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో గర్భిణులకు, యువతులకు, తల్లిదండ్రులకు తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను వివరించాలన్నారు.అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ సీహెచ్ ప్రియాంక మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ప్రసూతి హాస్పిటల్‌లో సందర్శించి గర్భిణీ, బాలింతలకు తల్లిపాల యొక్క ఆవశ్యకతను వివరించాలని సూచించారు. అప్పుడే పుట్టిన బిడ్డలకు పుట్టిన గంటలోపు ముర్రు పాలు అందించడం ఎంతో శ్రేయస్కరమన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సురేష్‌కుమార్, డీఆర్‌డీఓ పీడీ ఎస్.కిరణ్‌కుమార్, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ శంకర్,పోషణ అభియాన్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

విజయవాడలో న్యాయవాదిగా పనిచేస్తున్న విఠల్‌బాబును అద్దంకిలో ఆయన ప్రత్యర్థులు హత్యగావించడానికి నిరసనగా హుజూర్‌నగర్‌లో కోర్టు ముందు న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి నిరసన తెలిపారు.అనంతరం ఈ నిరసన కార్యక్రమానికి సహకరించాలని సీనియర్ సివిల్ జడ్జి జిట్ట శ్యామ్‌కుమార్‌కు, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్‌కు న్యాయవాదులు వినతిపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాలువ శ్రీనివాసరావు,సీహెచ్.యాదగిరి, బట్టుపల్లి ప్రవీణ్,రమణారెడ్డి,చక్రాల వెంకటేశ్వర్లు, ఊదరి యాదగిరి, కొట్టు సురేష్,రామలక్ష్మారెడ్డి, పిన్నపురెడ్డి,జక్కుల



తుంగతుర్తిలో...

వీరయ్య,వెంకటొరెడ్డి, కుక్కడపు బాలకృష్ణ, సైదులు, చల్లాకృష్ణయ్య, ర్సింహారావు,



హుజూర్‌నగర్‌లో...

మీసాల అంజయ్య, లతీఫ్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : ఆంధ్రప్రదేశ్‌లోని అద్దంకికి చెందిన న్యాయవాది విఠల్ బాబును చంపడాన్ని నిరసిస్తూ తుంగతుర్తి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం విధులు బహిష్కరించారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు జిల్లా కుమారస్వామి మాట్లాడుతూ న్యాయవాదులను వ్యక్తిగతంగా హత్య చేయడం సరికాదన్నారు.హత్యకు కారకులైన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరారు.ఈసందర్భంగా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు జ్ఞానసుందర్ మాట్లాడారు. న్యాయవాదులపై దాడులకు పాల్పడుతున్న దుండగులను శిక్షించేందుకు వెంటనే న్యాయవాదులకు అడ్వకేట్ ప్రొటెక్షన్‌చట్టాన్ని తెచ్చి అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు కుంభంరణధీర్, హరిచరణ్,సహాయకార్యదర్శి జి.రాజారామ్, కోశాధికారి బి.సతీష్,లైబ్రేరియన్ సెక్రెటరీ ప్రతాప్, నాగరాజు, రవికుమార్, అనిల్‌కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వాస్పత్రిలో చెట్లు నరికివేత

నవతెలంగాణ-నేరేడుచర్ల

హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటుతుంటే నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆస్పత్రి సిబ్బంది చెట్లను నరికించి అమ్మకానికి పెట్టిన విషయం వెలుగులోకొచ్చింది.పెంచికల్‌దిన్న ప్రాథమికఆరోగ్య కేంద్రంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా పదేండ్ల కింద నాటిన చెట్లను సిబ్బంది అనుమతి లేకుండా నరికించి అమ్మకానికి పెట్టడం విచారకరమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చెట్లను పెంచాల్సిన సిబ్బంది చెట్లను నరికించి అమ్మకానికి పెట్టడం ఆశ్చర్యంగా ఉందన్నారు.అనుమతి లేకుండా చెట్లను నరికించిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.ఈ విషయంలో మెడికల్ ఆఫీసర్ పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.



నిరుపేద విద్యార్థికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో సోమవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద వైశ్య విద్యార్థికి ఆర్థికసాయం అందజేశారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మంద పద్మారెడ్డి, కందుకూరి లక్ష్మయ్య మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడి ఉన్నత చదువులను చదవలేని తిరుమలగిరి మున్సిపల్ కేంద్రానికి చెందిన నిరుపేద విద్యార్థికి ప్రముఖ వ్యాపారవేత్త జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య సహకారంతో అందజేశామని వారన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి గాదరబోయిన సురేష్, కాకి వెంకటొరెడ్డి, ఇమ్మడివెంకటేశ్వర్లు,జలగం రామచంద్ర గౌడ్, తునికిపాటి రాంబాబు, కాలియా, అయిత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో మున్సిపాలిటిలో ముందుంటుందని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ తెలిపారు.సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశంలో ఆమె మాట్లాడారు.మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సహకారంతో పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.ప్రజలు పాలకమండలి సహకారంతో సూర్యాపేటను అగ్రస్థానంలో ఉంచడానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా సమావేశం ఎజెండాలో పొందు పర్చిన అంశాలను కౌన్సిల్ ఆమోదించింది.అనంతరం జరిగిన జీరో అవర్ లో వైస్‌చైర్మెన్‌పుట్టా కిశోర్, కౌన్సిలర్లు ఎలిమినేటిఅభినయ్, మాలోత్ కమల,జహీర్,జ్యోతి, శ్రీవిద్య ,గండూరి పావని ,అంగిరేకుల రాజశ్రీ ,భరత్ మహాజన్,ధరావత్‌రవి ,బచ్చలకూరి శ్రీను ,మామిడి గౌరయ్య మాట్లాడారు.తమ వార్డులలోని విద్యుత్ సమస్యలు,కొత్తపోల్స్ ఏర్పాటు గురించి సమావేశంలో పాల్గొన్న విద్యుత్ డీఈ శ్రీనివాస్‌దృష్టికి తీసుకెళ్లారు.సూర్యాపేట రెవెన్యూ కార్యాలయంలో ఆర్‌ఐ సర్టిఫికెట్స్ జారీలో ప్రజలను ఇబ్బంది పెడుతున్నాడని తెలిపారు.44వ వార్డు కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలో జరిగే వివిధ అభివృద్ధి పనులలో పాలక మండలి సభ్యుల పేర్లు పెట్టాలన్నారు.14 వ వార్డ్ కౌన్సిలర్ పగిళ్ల సుమిలారెడ్డి మాట్లాడుతూ తన వార్డులో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరిగే విధంగా చూడాలని అన్నారు.34వ వార్డు కౌన్సిలర్ మడిపల్లి విక్రమ్ మాట్లాడుతూ తమ వార్డు



ప్రక్కన గల జాతీయ రహదారి 65 పక్కన గల సైడ్ డ్రెయిన్‌పై మూతలు పగిలి వాహన,పాదచారులు అందులో పడుతున్నారని, వాటిని సరి చేసి కొత్త మూతలు పెట్టించాలని కోరారు.నాలాపై అదనంగా మూడు బిడ్జిలు నిర్మించాలన్నారు.పుట్ట కిషోర్, షఫీఉల్లా మాట్లాడుతూ ఆసరా పెన్షన్స్ కోసం తమ వార్డుల వారు చాలాదూరంలో వున్న జమ్మిగడ్డ,శ్రీరామ్‌నగర్ పోస్టాఫీసులకు వెళున్నారన్నారు.దూరం వెళ్లకుండా 22వ వార్డ్ కమ్యూనిటీహాల్‌లోగానీ, సరస్వతి స్కూల్‌లోగాని పెన్షన్స్ పంపిణీకి ఏర్పాట్లు చేయాలన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డి, ఈఈ జి.దుర్గాప్రసాద్,డీఈ సత్యారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పొలాల్లో నిర్మించిన అడ్డుకట్టను తొలగించాలి



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

పురాతన కాలం నుండి చెరువు అలుగునీరు పారే వరద కాల్వ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని కాల్వకు అడ్డుగా వేసిన కట్టను తొలగించాలని చివ్వెంల మండలం గుంజలూరు గ్రామ రైతులు కోరారు. సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ ఎస్. వెంకట్రావుకు వినతీపత్రం అందించిన వారు మాట్లాడుతూ గ్రామంలో పెద్ద చెరువు పూర్తి స్థాయిలో నిండగా అలుగు ద్వారా బయటకు వచ్చే వృథా నీరు వదర కాలువ ద్వారా కిందికి వెళుంటాయన్నారు.నీరుఎక్కువగా వస్తే సుమారు 50 మంది రైతుల పొలాలపై నీరు పరుచుకొని వెళ్తాయన్నారు.కానీ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి అయిన కొనకంటి అశోక్ చెరువుకు సమీపంలోని మా పొలాల కింది భాగంలో అడ్డుగా రాళ్ళతో కూడిన పెద్దకట్టను నిర్మించడంతో వందల ఎకరాల్లో నీరు నిలిచి ఉంటుందని ఆరోపించారు.నీరు పారుతూ వెళ్ళకుండా అడ్డుకట్ట వేసినందున మా పొలాలు మొత్తం మరో చెరువును తలపిస్తూ నీటిలో మునిగిపోయి దర్శనమిస్తున్నాయని తెలిపారు.దీంతో సుమారు 50 మంది రైతులు తీవ్రంగా నష్టపోతున్న పరిస్థితి ఏర్పడిందన్నారు.పొలాల మధ్యలో నిర్మించిన అడ్డుకట్టను తొలగించి ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు దేవరం పెదవెంకటొరెడ్డి, పరుశరాములు, మాజీ సర్పంచ్ దొనకొండ వీరయ్య, శ్రీనివాస్, అశోక్, వీరయ్య, నాగయ్య, అంబయ్య, లక్ష్మయ్య, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



కస్తూర్బాగాంధీ పాఠశాలకు రూ.50వేల క్రీడాసామగ్రి అందజేత

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో అభ్యసిస్తున్న బాలికలకు రూ.50వేల విలువ కలిగిన ఇంటర్, అవుట్‌డోర్ క్రీడాసామగ్రిని మైహోం ఇండస్ట్రీ ప్రయివేట్ లిమిటెడ్ , మేళ్లచెరువు శ్రీ లేడీస్ క్లబ్ తరపున సోమవారం అందచేశారు.ఈ సామగ్రిని పరిశ్రమ యూనిట్ హెడ్ ఎస్.శ్రీనివాసరావు ,శ్రీ లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీమతి అనురాధ పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మికి అందజేశారు.ఈ సందర్భంగా లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యతో పాటు ఆటలు కూడా ఎంతో అవసరం అన్నారు. ఆటల వలన మానసికోల్లాసం కలుగుతుందన్నారు.అలాగే చదువులో కూడా బాగా రాణిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ లేడీస్ క్లబ్ సెక్రటరీ మౌనిక, జాయింట్ సెక్రెటరీ శ్రీలక్ష్మి, గేమ్స్‌సెక్రెటరీ వసంత, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

వీఓఏల చేతివాటం..?



- రశీదులు లేకుండానే వసూళ్లు
- బ్యాంకుల్లో జమచేయని వైనం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

సాధికారత కోసం పాటుపడాల్సిన మహిళలు, తోటి మహిళలను లక్ష్యంగా చేసుకొని ఘరానా మోసానికి పాల్పడుతున్నారు.మండలంలోని సంఘబంధంలో అమాయక మహిళా సభ్యుల సంఘాలను ఆధారంగా చేసుకొని కొంతమంది వీఓఏలు రూ.లక్షలు స్వాహా చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలో 887 సమభావన సంఘాలు ఉండగా, 29 సంఘబంధాలు పనిచేస్తున్నాయి.సంఘబంధాల పరిధిలో 29 మంది వీఓఏ(విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్) లను ఏర్పాటు చేశారు. వీరు సంఘాల సభ్యులు పొందిన రుణాలకు సంబంధించిన డబ్బులను నెలానెలా వసూలు చేసి, సమావేశాలు నిర్వహించి బ్యాంకుల్లో జమచేయాలి. సభ్యుల వద్ద వసూలు చేసిన డబ్బులకు రశీదు ఇవ్వాలి.కానీ ఎక్కడ రశీదు ఇచ్చిన దాఖలాల్లేవని సమాచారం.అయితే కొంతమంది సభ్యులకు ఒక పేపర్ మీదనో, నోట్ బుక్‌లోనో డబ్బులు ఇచ్చినట్టు రాసి వెళ్తున్నారు.ఒక నెల డబ్బును బ్యాంకులో వేయడం, మరోనెల డబ్బును సొంతానికి వాడుకుంటున్నట్టు సమాచారం.

కొంతమంది మాత్రమే..

మండలంలోని 29 మంది వీవోఎలలో కొంతమంది మాత్రమే వసూలు చేసిన డబ్బులకు రశీదు ఇవ్వడంతో పాటు సంఘాల ఖాతాలలో డబ్బులు జమ చేస్తున్నట్లు సమాచారం.అయితే మరికొంత మంది మాత్రం సభ్యులు ఇచ్చిన డబ్బులతో కొంత జమచేసి, ఇంకొంత తమ సొంత అవసరాలకు వాడుకుంటున్నట్టు తెలిసింది.ఇదే కాకుండా సభ్యులకు తెలియకుండానే వారి సంతకాలను ఫోర్జరీ చేసి సంఘాల పేరు మీద రుణాలు తీసుకొని వాడుకుంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.మండలంలోని నారాయణగుడెం, సింగారెడ్డిపాలెం, పొట్లపహాడ్, అనంతారంతో పాటు తదితర గ్రామాల్లో పనిచేస్తున్న వీఏవోలు లక్షల రూపాయలను పక్కదారి పట్టించినట్టు సమాచారం.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మోసానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకొని సంఘాలకు డబ్బులు ఇచ్చి ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

విచారణ చేస్తాం

డీఆర్‌డీఏ పీడీ-కిరణ్‌కుమార్



పెన్‌పహాడ్ మండలం సంఘబంధం ఆరోపణలపై తమ దృష్టికి రాలేదు.ఎవరైనా అవినీతి చేసినట్లైతే పూర్తిస్థాయి విచారణ చేస్తాం. విచారణలో రశీదులు ఇవ్వకుండా డబ్బులు సొంతానికి వాడుకున్నట్టు రుజువైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం.సంఘాల సభ్యులకు సంబంధించిన డబ్బులను వీవోఏలు సొంతానికి వాడుకోకూడదు.వాటిని కచ్చితంగా వారివారి ఖాతాల్లో జమచేయాలి.

పింఛన్లు మంజూరు చేయాలి

నవతెలంగాణ -బొమ్మలరామారం

పెండింగ్‌లో ఉన్న ఆసరా పింఛన్లను మంజూరు చేయాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సరితకు వినతి పత్రం అందజేశారు. పెన్షన్లు దరఖాస్తు పెట్టుకున్న లబ్దిదారులకు ఆన్లైన్ ద్వారా పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమలో ఆ పార్టీ మండల కార్యదర్శి అన్నేమైన వెంకటేశం,వడ్లకొండ భారతమ్మ, ఉడుత మైసయ్య, తుమ్మల జహంగీర్, తత్తరి అనసూయ, ఉడుత రమాదేవి ,వి మురళి ,టి జయమ్మ, టి జ్యోతి పాల్గొన్నారు.

కుంభం ఆర్థిక సహాయం

నవ తెలంగాణ- వలిగొండ రూరల్

మండలంలోని అరూరు గ్రామానికి చెందిన చిలుకమర్రి కనకాచారి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ఆయనకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనిల్ కుమార్ రెడ్డి అందించిన రూ.10వేల ఆర్థిక సహాయాన్ని సోమవారంమాజీ ఎంపీపీ తుమ్మల నరసయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో బండారు నరసింహారెడ్డి, ఆవుల స్వామి, పోలేపాక చంద్రయ్య, ఆవుల సత్యనారాయణ, అంజయ్య చారి, ఆవుల అంజయ్య, సంతోష్ కొయ్యగూర మధు, బత్తిని వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

- ఎస్ఈ కార్యాలయ ముట్టడిలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములు

నవతెలంగాణ - భువనగిరి



మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని,రాత్రి వేళలో పనిచేస్తూ పాము కాట్లకు,ప్రమాదాలకు గురౌతున్న కార్మికులకు టార్చ్ లైట్ ,హెల్మెట్ ఇవ్వాలని మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం భువనగిరి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి,భువనగిరి బైపాస్ లో గల మిషన్ భగీరథ ఎస్సీ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు పాత పద్దతిలో ప్రాజెక్ట్ లలో పనిచేసే జిఓ 107 ద్వారా ప్రస్తుతం వేతనాలు కేవలం రూ. 9924 మాత్రమే ఇస్తున్నారని కానీ జిఓ నెం 60 ప్రకారం స్కిల్డ్ వర్కర్స్ కి కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ,కార్మికులకు 8 గంటల పని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రావిడెంట్ ఫండ్ జమ లో కంపెనీ యాజమాన్యాలు జవాబుదారీగా లేవని నేరుగా కార్మికుల ఖాతాలో జమ చేసి ప్రతి నెల కార్మికులకు సమాచారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతకుముందు మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ జిల్లా కమిటీ జనరల్ బాడీ సమావేశం స్థానిక జిల్లా కా ర్యా ల య ం ల ో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాంబాబు , రాష్ట్ర కోశాధికారి రాములు,జిల్లా అధ్యక్షులు చిరుమల శ్రీను, ఉపాధ్యక్షులు ఉగ్గి బలరాజ్, కుమారస్వామి, నాయకులు ,ఎస్ జంగయ్య, యం ప్రసాద్, బి సంపత్ ,కూమార్, ఎస్ జంగయ్య,యం సురేష్, పి ప్రశాంత్, జి.కొండల్, పి సంతోష్ కూమర్ ,రమేష్,శ్రీనివాస్,యాదగిరి,మహేష్ ,యు ఉపేందర్, ప్రదీప్,అశోక్, సిద్దయ్య,కృష్ణ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం



- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరంలాంటిదని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో మండలం, మున్సిపాలిటీకి చెందిన 63 మంది లబ్దిదారులకు 30 లక్షల రూపాయల చెక్కులను పంపిణీచేశారు. వంద పడకల ప్రభుత్వాసుపత్రి నిర్మాణాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఐదు నెలల్లో ఆసుపత్రి నిర్మాణం పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషిచేస్తున్నానన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్దే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో ఛైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్, మండల అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గిరికటి నిరంజన్‌గౌడ్, సర్పంచ్‌లు రిక్కల ఇందిరసత్తిరెడ్డి, చౌట వేణుగౌడ్, కౌన్సిలర్ ఎమ్‌డి.బాబాషరీఫ్, బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి, నాయకులు కొత్త పర్వతాలు, ముప్పిడి శ్రీనివాస్‌గౌడ్, ఉడుగు మల్లేశ్‌గౌడ్, తొర్పునూరి మల్లేశ్‌గౌడ్, రిక్కల భాస్కర్‌రెడ్డి, బొడిగె ఆనంద్‌గౌడ్, గుండెబోయిన ఇస్తారియాదవ్, భీమగోని మల్లేశ్, రాంరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, మస్తాన్‌బాబు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: కేసీఆర్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని మునుగోడు ఎమ్మెల్యే కూస్కుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు.ప్రభుత్వం మంజూరు చేసిన గిరిజన గురుకుల పాఠశాల కు సోమవారం నాడు ఆయన మండల కేంద్రంలో తాత్కాలిక భవనాన్ని పరిశీలించారు.ఈసం దర్భంగా ఆయన



మాట్లాడారు.మంత్రి కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి,సత్యవతి రాథోడ్,ఇతర మంత్రుల సహకారంతో మునుగోడు ఉప ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు.నారాయణపురం మండల కేంద్రంలో గిరిజన ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేసినందుకు గిరిజనుల తరుపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి,ఎంపిటిసి గాలయ్యా, నాయకులు జంగారెడ్డి,లక్ష్మయ్య,జైపాల్ రెడ్డి,ఇంద్రసేనారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



భద్రతకు మార్గదర్శకంగా షీ టీమ్స్

నవ తెలంగాణ -ఆలేరుటౌన్

భద్రతకు మార్గదర్శకంగా నిలవడమే షీ టీం ప్రధాన ఉద్దేశమని భువనగిరి డివిజన్ షీ టీం అధికారి రంగారావు అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరులో జరిగిన షీ టీం అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. స్నేహపూర్వకమైన పోలీస్ సింగ్ అందించాలనే లక్ష్యంతో, మహిళలకు పూర్తి సురక్షితమైన మరియు భద్రమైన వాతావరణ అందించాలనే ఆలోచనలు షీ టీం ప్రత్యేకతలు అని తెలిపారు. చైల్డ్ అబ్యూజింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్, బాల్య వివాహాలు, గుడుటచ్- బ్యాడ్ టచ్, సైబర్ క్రైమ్ తదితర సమస్యల పట్ల షీ టీమ్స్ స్పందిస్తాయన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 341 షీ టీంలు పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. హాట్స్పాట్లను స్కాన్ చేయడం, రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం, కేసుల ద్వారా తదుపరి చర్యలు తీసుకోవడం మా పనితీరని తెలిపారు. బాలికలకు ఏ విధమైన ఇబ్బంది కలిగిన షీ టీం లకు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు శ్యామసుందరి, ఎన్సీసి అధికారి దూడల వెంకటేశ్, కోటగిర్రి శేఖర్, హరనాథ్ రెడ్డి, మంద సోమరాజు, యోగేశ్వర్ రావు, మురళి, కాజా అలీ, నవీన్, సాంబశివ, వేణు, విజయలక్ష్మి మేరీ స్వరూపరాణి, కవిత, మీరా, దుర్గమ్మ సక్క నాయక్ తదితరులు పాల్గొన్నారు.



పద్మనగర్ కాలనీ సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మండలపరిధిలోని కుంట్లగూడెం గ్రామంలోని పద్మనగర్ కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నేలపట్ల ఎంపీటీసీ తడక పారిజాతమోహన్ ఆధ్వర్యంలో కాలనీ ప్రజలు సోమవారం పట్టణకేంద్రంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కాలనీలో సుమారు 600 జనాభా ఉందని తెలిపారు. గ్రామంలో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణాలు చేపట్టి, విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుచేయాలని ఎమ్మెల్యేను కోరారు. మునుగోడు ఉప ఎన్నికల్లో పద్మనగర్ కాలనీకి ఇచ్చిన హామీలు అమలుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

బహుజనుల రాజ్యాధికారం కోసం ప్రజా ఉద్యమాలు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

బహుజనులు రాజ్యాధికారం కోసం ఐక్యవేదిక ఉద్యమాలు తప్పనిసరి అని బహుజన ఐక్యవేదిక రాష్ట్ర నాయకురాలు, కేవైసీఎస్ రాష్ట్ర అధ్యక్షురాలు జన్నే వెన్నెల అన్నారు. ఆలేరు పట్టణంలో సోమవారం రహదారి బంగ్లా వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎక్కడైతే బహుజనులు ఉన్న నియోజక వర్గాలలో ప్రధాన పార్టీలలో నుండి బీసీలకు దామాషా ప్రకారం ఎమ్మెల్యే ఎంపీ టికెట్లు ఆయా పార్టీలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ ఐక్య వేదిక సంఘం సభ్యులు మల్లెల శ్రీకాంత్, ఉట్కూరి సురేష్, అంగడి ఆంజనేయులు, కంద్రాజు శివ, కర్రె అజయ్, దడిగె అనిల్, చిన్నం రాజు,జుకంటి గణేష్,బండి,వెంకటేష్, పర్రె రమేష్, జుకంటి మధు,బరిగేల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

సారమ్మకు వీడుకోలు సన్మానం

నవతెలంగాణ -ఆలేరురూరల్



మండలంలోని కొలనుపాక గ్రామంలో ఎస్టీ హాస్టల్ వంట మనిషిగా పని చేస్తున్న కొంపెల్లి సారమ్మ ఉద్యోగ విరమణ వీడుకోలు సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుండ్లగూడ మాజీ సర్పంచ్ జూకంటి పౌలు హాజరై వారికి పూలదండ వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విజయ ఆంజనేయులు, గీత కార్మిక సంఘం మండల కార్యదర్శి శంకరయ్య, బండ శ్రీనివాస్ ,ప్రశాంత్ ,ఆండాలు ,ఆదం, సుగుణమ్మ, ఇస్తారు ,శ్రీకాంత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణస్వీకారోత్సవంలో...రమేశ్వర్

నవతెలంగాణ- ఆలేరు టౌన్

ఆలేరు పట్టణానికి చెందిన కళాసికం సృజన , అలిశెట్టి లక్ష్మీనారాయణ లు హైకోర్టు జెడ్జీలు గా సోమవారం ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఆలేరు మాజీ జెడ్పిటిసి, హైకోర్టు న్యాయవాది బోట్ల పరమేశ్వర్ వారిని కోర్టు ఆవరణలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

పోస్టాఫీసు సేవలను ప్రజలు వినియోగించుకోవాలి

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ పోస్టాఫీసు సేవలను ప్రజలు వినియోగించుకోవాలని పోస్టాఫీసు ఎస్‌పీఎం శివరామకృష్ణ తెలిపారు. సోమవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని జెల్ల కాంప్లెక్సు లోకి మార్చిన పోస్టాఫీసును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణకేంద్రంలోని మార్కండేయ నగర్‌లో ఉన్న సబ్ పోస్టాఫీసును పైలాన్ పార్కు ఎదురుగా ఉన్న జెల్ల కాంప్లెక్సుకు మార్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెల్ల విజయ్‌కుమార్, పోస్టుమాన్ రాజు, ఈడీఎంసీలు ఎమ్‌డి.మసూద్, కృష్ణ, ఎంటీఎస్ షబ్బీర్‌ఖాన్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

జీపీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.మండల కేంద్రంలో కార్మికులు చేపడుతున్న దీక్ష శిబిరాన్ని సోమవారం ఆయన సందర్శించి వారికి మద్దతు తెలిపి మాట్లాడారు.కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో పేదలకు న్యాయం జరగడం లేదన్నారు. కార్మికులకు నెలకు రూ.20వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు దూసూరి వీరా రెడ్డి,కరంటోత్ బిక్షపతి నాయక్,కొన్రెడ్డి నర్సింహా,సూరేపల్లి శివాజీ, ముద్దంగుల నర్సింహా,సంగిశెట్టి లక్ష్మి నారాయణ తదతరులు ఉన్నారు.



భువనగిరి రూరల్ : రాష్ట్ర గ్రామ పంచాయతీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి నశించాలని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక జిల్లా చైర్మెన్ దాసరి పాండు అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం వినతిపత్రం ఎంపీడీవో గుత్తా నరేందర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ.19000 ఇవ్వాలని , బిల్లు కలెక్టర్లను నియమించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలోఅ యిలయ స్వామి శంకర్ కొటేషన్ ఎల్లేష్ కోటేష్ కుమార్ ఆంజనేయులు బుజ్జమ్మ అనిత రేణుక అనిత లు పాల్గొన్నారు.

బీబీనగర్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ యెర్కల సుధాకర్ గౌడ్,కు ఎంపీఓ జాకీరుద్దీన్ కు పంచాయతీ కార్మికుల యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ళ గణపతి రెడ్డి, సీఐటీయూ మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్ ల తో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండల కేంద్రంలో కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం నాటికి 26 రోజు చేరుకుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పట్ల మొండివైఖరి ప్రదర్శిస్తుందని అన్నారు. ప్రభుత్వ వైఖరి మార్చుకొని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు, లేనిపక్షంలో సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ జిల్లా కార్యదర్శి గడ్డం ఈశ్వర్, నాయకులు బాలయ్య వందన, మల్లేష్, సిలువేరు రమేష్, రామారావు, ఆండాలు, సుధా, వెంకన్న, పొట్ట రవి, స్వామి, కొత్త నరసింహ, లింగమ్మ, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్ : స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ముందు గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమ్మె 26వ రోజు చేరుకుంది. సోమవారం కార్మికులు మండల పరిషత్ అధికారి సూపరిండెంట్ డి.యశోద పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు కొల్లూరు ఆంజనేయులు మాట్లాడుతూ 26 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి మౌనం వీడి వారి సమస్యలపై వెంటనే స్పందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆడేపు స్వామి, బొట్ల గణేష్, బిక్షపతి, యాదయ్య, ఇస్తారి ,కృపాకర్, మైసయ్య, లక్ష్మీ నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్: గ్రామ పంచాయతీ కార్మికులను రెగ్యులర్ చేయాలని బీఎస్‌పీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు



సోమవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించి, మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా బీఎస్‌పీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ అందోజు శంకరాచారి మాట్లాడారు. గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న అందరిని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం ఇవ్వాలని, ప్రమాదభీమా 10 లక్షలు ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, 8 గంటల పని విధానాన్ని అమలుచేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు తగరం సుభాశ్‌చంద్రబోస్, నాయకులు అర్జున్, మస్కు నర్సింహ, లింగస్వామి, విజయ్, పద్మ నర్సింహ, దానయ్య, రాములు, రమేశ్, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



రామన్నపేట: దశాబ్దాల తరబడి అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల కు మద్దతుగా వెల్లంకి మాజీ సర్పంచ్, సీపీఐ(ఎం)మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి సహకారంతో సోమవారం మండల కేంద్రంలోని సమ్మె శిబిరంలో ఆ పార్టీ జిల్లా కమిటి సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశంతో కలసి సంఘీభావం తెలిపి వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం గ్రామంలో ప్రజలకు సేవ చేస్తూ గత కాలం నుంచి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. . ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వినర్ గొరిగె సోములు, ఉప సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు కల్లూరి నగేష్, బల్గూరి అంజయ్య, గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బందెల భిక్షం, మండల కార్యదర్శి నకిరెకంటి రాము, నాయకులు శుభకోటి శ్రీనివాసచారి, బాబు, పాలెం స్వామి, ఆవనగంటి మహేష్, బొడ్డుపల్లి సైదులు, దొంతి నర్సింహ్మా, గాదె ఎల్లయ్య, భూడిద మారయ్య, రమేష్, నాగరాజు, మంచాల రేణుక, కదారి శోభ, వసంత తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం తగదని బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు మేడి సంతోష్ కుమార్ అన్నారు. సోమవారం కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల ఉప అధ్యక్షులు గుని రాజు, బీఎస్పీ మండల కార్యదర్శి నకారికంటి నర్సింహ, మండల కోశాధికారి గట్టు రమేష్, యూత్ లీడర్ మేడి రాజానర్సింహ, బూత్ సభ్యులు చేపూరి లలితేశ్వర్, కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బందెల బిక్షం, మండల ప్రధానకార్యదర్శి నకారికంటి రాము, మండల ఉప అధ్యక్షులు గాదె ఏలయ్య, మంచాల రేణుక, జీనుక లక్ష్మమ్మ పాల్గొన్నారు.

డీసీసీ రేసులో ఉపేందర్‌రెడ్డి

- ఆలేరు ప్రాంతానికి డీసీసీ ఇవ్వాలంటున్న కార్యకర్తలు



ఆలేరుటౌన్: కాంగ్రెస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్‌రెడ్డి పార్టీలో ఉన్న అంతర్గత తగాదాల కారణంగా బీఆర్ఎస్ చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌లో భాగంగా ఇటీవల ఆలేరు, శాసన సభ్యురాలు రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, ,డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, పురపాలక శాఖామంత్రి కేటీఆర్ , రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సమక్షంలో హైదరాబాదులోని ప్రగతిభవన్‌లో పలువురు ఉమ్మడి నల్లగొండ జిల్లా నేతల సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు.దీంతో కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవికి నేనంటే,నేనంటూ ఆ పార్టీ నాయకులు ప్రచారం చేసుకుంటున్నారు.అందులో భాగం గా ఆలేరు నియోజకవర్గ కేంద్రంగా 40 ఏండ్ల నుండి పార్టీలో తనదైన శైలిలో పని చేస్తూ, ప్రజలకు ఏ అవసరం వచ్చినా నేనున్నానంటూ పనిచేస్తున్నా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డికి సన్నిహితునిగా పనిచేశారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షు లుగా, ఐఎన్టీయూసీ జాతీయ నాయ కులు సంజీవరెడ్డితో కలిసి పని చేశారు.ఎమ్మెల్యే పొన్నారెడ్డి నుండి నేటి వరకు కాంగ్రెస్‌ను నమ్ముకొని ఎలాంటి ఒడిదొడుకులు వచ్చినా ఎదుర్కొని, పార్టీ కోసం పని చేస్తున్న వ్యక్తి ఉపేందర్ రెడ్డి. ఆయనకు పార్టీ జిల్లా అధ్యక్ష పదవి ని కేటాయించాలని ఆయన సన్నిహి తులు, కాంగ్రెస్ కార్యకర్తలు కోరుతున్నారు. సింగిల్విండో చైర్మెన్‌గా, జిల్లా డైరెక్టర్‌గా ఆలేరు ప్రాంత రైతులకు సేవలందించారు. సేవా కార్యక్రమంలో భాగంగా బస్‌షెల్టర్లు నిర్మిస్తూ, పాఠశాలల కళాశాలల అభివృద్ధి కోసం పని చేస్తూ, విద్యార్థులకు సందర్భాలలో ఆర్థికసాయం, మెటీరియల్స్ అందిస్తూ మన్ననలు పొందుతున్నారు .ఆలేరు పట్టణంలో జరిగిన కాంగ్రెస్ నియోజకవర్గ పార్టీ కార్యకర్తల సమావేశంలోనూ ఆలేరు ప్రాంతానికి చెందిన వ్యక్తికే డీసీసీబీ చైర్మెన్ పదవిని కట్టబెట్టాలని, ఆలేరు నియోజకవర్గానికి ప్రాధాన్యత కల్పించాలని నాయకులు సభాముఖంగానే కోరారు.ఈసారైనా కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవి బాధ్యతలు చేపట్టే అవకాశం ఉపేందర్‌రెడ్డికి కట్టబెట్టాలని పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు కోరుతున్నారు.

ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి



- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టరు పమేలా సత్పతి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు కలెక్టరేటు సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె ప్రజల నుండి 09 ఫిర్యాదులను స్వీకరించారు.వాటిలో రెవిన్యూ శాఖ 08, భువనగిరి మున్సిపాలిటీ ఒకటి ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అడిషనల్ కలెక్టరు ఎ భాస్కరరావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగలక్ష్మి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అడిషనల్ కలెక్టర్ భాస్కర్‌రావుకు సన్మానం

నవతెలంగాణ- భువనగిరిరూరల్



అడిషనల్‌కలెక్టర్ భాస్కర్‌రావును సోమవారం రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎలగల రాజయ్య ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి ,యాదగిరి లక్ష్మీ నరసింహ స్వామి ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ డీలర్లను ఉద్దేశించి మాట్లాడారు. సక్రమంగా నిర్వహించాలని,సమస్యలను మా వంతు బాధ్యతగా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రేషన్ డీలర్ల కార్యదర్శి కందుల శంకర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తవిటి మల్లారెడ్డి, గౌరవ అధ్యక్షులు మన్నె యాదగిరి , జిల్లా ఉపాధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్ ,జిల్లా కార్యదర్శి సువర్ణ నర్సిరెడ్డి, భువనగిరి మండల అధ్యక్షులు గంగాదేవి మహేష్, కార్యదర్శి కూరాకుల శ్రీనివాస్, గుండాల డీలర్ అధ్యక్షులు హరి కిషన్, రామన్నపేట అధ్యక్షులు కుమార్, పోచంపల్లి అధ్యక్షులు లక్ష్మీపతి, కార్యదర్శి నరసింహ గౌడ్, తుర్కపల్లి అధ్యక్షులు కుకుటపు నవీన్ కుమార్, గౌరవ అధ్యక్షులు కందుకూరి అమర్, పోచంపల్లి రాజపేట అధ్యక్షులు పోచయ్య, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు డీలర్ ఆకుల శ్రీనివాస్ ఉడుత రమేష్ అమృతమ్మ కృష్ణలు పాల్గొన్నారు.

నార్నే ఎస్టేట్స్ పై విచారణ చేపట్టాలని కలెక్టర్‌కు వినతి

బీబీనగర్: బీబీనగర్ మండల పరిధిలో ఉన్న నార్నే ఎస్టేట్ ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములు భూధాన్ భుముల పై వెంటనే విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీబీనగర్ మండలంలోని అఖిలపక్షం నాయకులు కలిసి నార్నే భూ ఆక్రమణ సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని రహదారి బంగ్లాలో కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కు వినతిపత్రాన్ని అందజేశారు. సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా నార్నే ఎస్టేట్స్ మండలంలో చేపట్టినటువంటి భూఆక్రమణ పై సరియైన పద్ధతిలో విచారణ చేపట్టి నార్నే యాజమాన్యం చేతిలో మోసపోయిన రైతులకు, ప్రజలకు, ఆర్మీ జవాన్లకు, తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు పంజాల సురేష్ గౌడ్, సురకంటి జంగారెడ్డి, గాడి శ్రీనివాస్, బెండ ప్రవీణ్, పొట్ట నవిన్ , చింతల లక్ష్మీనారాయణ, సామల ప్రవీణ్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, తుపెల్లి రవి కుమార్ రెడ్డి, మంద కిరణ్ కుమార్, తదితరులు ఉన్నారు.

పంట దిగుబడులు పెంచేందుకు చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ- ఆలేరుటౌన్

పంట దిగుబడులు పెంపొందించేందుకు ఆలేరు నియోజకవర్గం లోని వ్యవసాయ అధికారులు ఏడిఏలు , ఏవోలు , ఏఈవోలు, రైతులకు ఆయా పంటలపై అవగాహన కల్పిస్తూ తగు చర్యలు తీసుకోవాలని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్‌పోరెడ్డి శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలో అన్ని రకాల పంటలు సాగయ్యేలా రైతులను ప్రోత్సహించాలని కోరారు. పురుగు మందుల వాడకం తగ్గిస్తూ, సేంద్రియ ఎరువులు వాడకం పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించాలని పేర్కొన్నారు.

బ్రిడ్జి నిర్మించాలని వినతి



నవతెలంగాణ -వలిగొండరూరల్

సంగెం నుండి బోల్లేపల్లి మార్గాన నూతన బ్రిడ్జిని నిర్మించాలని,శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాన్ని పునర్నిర్మాణం చేయాలని కోరుతూ మురళి యువసేన ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు నవీన్, ఉపాధ్యక్షుడు దిలీప్, కార్యదర్శి,ఉదయ్, కోశాధికారి ,చరణ్‌సభ్యులు,వెంకటేష్ , శశి కుమార్ , రవి,అరుణ్ , నవీన్ , ప్రవీణ్ , సురేష్,కృష్ణ , భరత్ ,లింగస్వామి , నరేష్, నవీన్ సాయి తదితరులు పాల్గొన్నారు.

మేపా మండల అధ్యక్షునిగా రమేష్, ప్రధాన కార్యదర్శిగా కృష్ణ

నవతెలంగాణ- ఆలేరురూరల్

మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన గుర్రాల రమేష్ ముదిరాజు మేపా మండల అధ్యక్షునిగా ప్రధాన కార్యదర్శిగా, అంకిరెడ్డి కృష్ణ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గుర్రాల బాలకృష్ణ ప్రధాన కార్యదర్శి బండారి ప్రసాద్ వారికి నియమక పత్రం అందజేశారు అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు.

దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ -బీబీనగర్



మండలం లోని రాయపాడ్ గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శివాలయానికి సోమవారం భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి స్థానిక సర్పంచ్ ఆవుర్ల పద్మ శ్రీశైలం తో కలిసి శంకుస్థాపన చేశారు. గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ఆయన ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓపెన్ జిమ్ ను గ్రామంలోని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం గ్రామ పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యేను, ఎంపీపీని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గోలి ప్రణీత పింగళ్ రెడ్డి, ఎంపీపీ యెర్కల సుధాకర్ గౌడ్, మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రాచమల్ల శ్రీనివాస్, చింతల సుదర్శన్ రెడ్డి, నాయకులు కొంతం లింగయ్య గౌడ్, తంతరపల్లి అంజయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రూ.లక్ష ఆర్థికసాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ముస్లిం మైనార్టీలు రూ.లక్ష ఆర్థికసాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ మండల మైనార్టీ అధ్యక్షులు షేక్‌మస్తాన్ కోరారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమం కోసం, ఆర్థికభరోసా కల్పించడానికి సీఎం కేసీఆర్ బీసీలకు అందిస్తున్న తరహాలోనే మైనార్టీలకు ఏదైనా ఒక యూనిట్ ఏర్పాటు చేసుకోవడానికి 100శాతం సబ్సిడీతో రాష్ట్ర ప్రభుత్వం అందచేస్తున్న ఆర్థికసాయానికి మైనార్టీలంతా దరఖాస్తు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సోయం బాబురావుపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

బంజారా (లంబాడా) గిరిజనులను ఎస్‌టీ జాబితా నుండి తొలగించాలంటూ ఆదిలాబాద్ ఎంపీ సోయంబాబురావు వ్యాఖ్యానించడం సిగ్గుచేటని టీబీఈఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు సోమని అన్నారు.సోమవారం ఆత్మకూర్ఎస్ మండల పరిషత్ కార్యాలయం వద్ద టీబీఈఎస్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్సూర్‌నాయక్,దారాసింగ్, శంకర్‌నాయక్, రవీందర్‌నాయక్, బాబురావు, చందునాయక్, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో గేదె మృతి

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

మండలపరిధిలోని కందగట్ల గ్రామం సమీపంలో మేత కోసం వెళ్లిన గేదె ఆదివారం సాయంత్రం విద్యుద్ఘాతంతో గేదె మృతి చెందింది.గ్రామానికి చెందిన రాజబోయిన శ్రీనివాస్ యాదవ్ గేదె మేత మేస్తూ సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద నేలపై ఉన్న ఎర్త్ వైర్‌కు తగలడంతో విద్యుద్ఘాతమై మృతి చెందింది.గేదె విలువ సుమారు రూ.50 వేలు ఉంటుందని బాధితులు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నాగారం

మండలపరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన కొమిరే అల్లయ్య ఇటీవల మృతి చెందగా సోమవారం బహుజన సమాజ్ పార్టీ ఫణిగిరి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని కుటుంబసభ్యులకు అందజేశారు.అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో ఎర్ర రాంబాబు,అందె సంజీవ, ఎర్రయాకోబు, బాలస్వామి, అన్వేష్, బాలరాజు, సురేష్, శ్రావణ్, రమేశ్, సైదులు ఉన్నారు.అదేవిధంగా ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ మృతుని కుటుంబాన్ని సందర్శించి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు.రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ప్రతిఘటన పోరుకెరటం లింగన్నకు విప్లవజోహార్లు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని స్థానిక లాల్ బంగ్లాలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, భద్రాది కొత్తగూడెం జిల్లా కార్యదర్శి పూనెం లింగన్న 4 వ వర్ధంతిని సోమవారం నిర్వహించారు.ఆయన చిత్రపటానికి ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి వక్కావంతులనర్సింహారావు, విజయ్, మైసయ్య, గోపి, వీరబాబు, నర్సింహారావు,సలీం, ఖాసిం, నాగేశ్వరరావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సొంతజిల్లాలోనే పరీక్షా సెంటర్ ఉండాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల ఎంపిక కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే పరీక్షలను అభ్యర్థుల సొంత జిల్లాలోని నిర్వహించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్. సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ఏండ్ల తర్వాత నిర్వహించే గురుకుల ఉపాధ్యాయుల ఎంపిక పరీక్షలను ఒక పరీక్ష ఒక్కో జిల్లాలో నిర్వహించడం వల్ల గురుకుల టీచర్ అభ్యర్థులు సకాలంలో చేరుకోలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు.200 కిలోమీటర్ల నుంచి 300 కిలోమీటర్ల దూరంలో పరీక్షలు వరుసగా ఏర్పాటు చేయడంతో చిన్నపిల్లలు, గర్భిణులుగా ఉన్న మహిళా అభ్యర్థులు ఇబ్బందులు పడతారన్నారు.ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గురుకుల ఉపాధ్యాయ అభ్యర్థులకు 4 పరీక్షలకు ఒకే పరీక్షాకేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ విధానం సరిచేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

3న రాస్తారోకోను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో ఈనెల 3న తిరుమలగిరిలో జరిగే రాస్తారోకోను జయప్రదం చేయాలని ఆ పార్టీ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ పిలుపునిచ్చారు.సోమవారం తిరుమలగిరి పట్టణంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, కందుకూరి కొండయ్య, సట్టు నర్సయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నంబూరు సూర్యం డిమాండ్ చేశారు.సోమవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో గత 26 రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు రాధాకృష్ణ, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు పూసపాటి ముత్తయ్య, ఉపాధ్యక్షులు రామారావు, కరీం, కొండలు, బాబు, బోడసైదులు పాల్గొన్నారు.

మఠంపల్లి : గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె సోమవారానికి 26 వ రోజుకు చేరింది.సమ్మెకు సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్‌కె.యాకుబ్, సీపీఐ(ఎం) మండలకార్యదర్శి మాలోతుబాలునాయక్ సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇంటి రవి, ఉపాధ్యక్షులు మోతిలాల్, కార్యదర్శి మైసయ్య, గుర్వారెడ్డి, కిష్టయ్య,బొందయ్య, నాగుల్‌మీరా,కాశయ్య, రహీం, సంతోషం పాల్గొన్నారు.

తిరుమలగిరి : బీఎస్పీ ఆధ్వర్యంలో ఎంపీఓకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండలఅధ్యక్షులు మల్లెపాక కృష్ణ, నాయకులు దిలీప్, చింటూ, నాగరాజ్, జీపీ కార్మికులు పాల్గొన్నారు.

చింతలపాలెం: గ్రామపంచాయతీ కార్మికులసమ్మెకు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీను సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు సైదులు, గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షకార్యదర్శి దస్తగిరి, సాదు వెంకన్న, ఎమ్మార్పీఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో...

హుజూర్‌నగర్‌టౌన్ : గ్రామపంచాయతీ సిబ్బందిపై ప్రభుత్వం మొండివైఖరి విడనాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు,జీపీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్, గ్రామపంచాయతీ సీఐటీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. అసిన్‌మియా, కొప్పులవీరారెడ్డి, వెంకటరెడ్డి, కనకయ్య, నేరమ్మ, ఎల్లమ్మ, రవి, సునీల్, సత్యనారాయణ, సీహెచ్.శ్రీను, పి.నాగరాజు, కొండలు,ఆర్.సైదులు, పి.సైదులు, పున్నయ్య, రంగారెడ్డి, నాగమణి, వెంకటేశ్వర్లు, నవీన్, రామయ్య కోటయ్య, నాగరాజు, రామారావు, వినోద్, వెంకన్న, వీరారెడ్డి,శ్రీనివాసరెడ్డి, అంజి, ప్రసాద్, రత్నం, రాములు, సరిత, శ్రావణి ఇందిరమ్మ,అంజనేయులు పాల్గొన్నారు.

మేళ్లచెర్వు : మేళ్లచెర్వు, చింతలపాలెం మండల కేంద్రాల్లో ఎంపీడీవో ఆఫీసు ముందు గ్రామపంచాయతీ కార్మికులు సమె నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీను, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాంబాబు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు సైదులు, గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు, కార్యదర్శి దస్తగిరి, సాదు వెంకన్న పాల్గొన్నారు.

మునగాల: జీపీ కార్మికులు తహసీల్దార్ జవహర్‌నాయక్‌కు వినతిపత్రం అందజేశారు.సమ్మెకు సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ జిల్లా ఉపాధ్యక్షురాలు బండారు గురవమ్మ, మరియమ్మ, పార్వతి,రాములమ్మ మౌనిక,మామిడి వెంకన్న, శ్రీను, రఘు బజారు, ముత్తయ్య, వీరబాబు, వీర య్య సైదులు, నాగరాజు, సీతారాములు పాల్గొన్నారు.

సమన్వయంతో కలిసి ముందుకు సాగుదాం

నవతెలంగాణ-కోదాడరూరల్

లారీ అసోసియేషన్, ప్యాడీ కాన్వాసింగ్ అసోసియేషన్ సభ్యులు అందరం కలిసి సమన్వయంతో కలిసి ముందుకు సాగుతూ సంఘాలను బలోపేతం చేసుకుందామని పలువురు లారీ అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ప్యాడీ కాన్వాసింగ్ అసోసియేషన్ కార్యాలయంలో ఇటీవల నూతనంగా కాన్వాసింగ్ అసోసియేషన్‌కు అధ్యక్షులుగా ఎన్నికైన పిన్నపురెడ్డి వీరారెడ్డి, ప్రధానకార్యదర్శి కొత్త రాజారావు, ఉపాధ్యక్షులు ఆగిర్ మదన్మోహన్, సహాయ కార్యదర్శి తాళ్లూరి శ్రీనివాసరెడ్డి, కోశాధికారి అప్పన సతీష్ కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ అధ్యక్షులు ఆగాలంకనగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ ఉపాధ్యక్షులు రామినేని శ్రీనివాసరావు, ఉమ్మడి నల్గొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల రామారావు, గౌరవ అధ్యక్షులు పైడిమర్రి వెంకటనారాయణ, కొల్లు ప్రసాద్, మాజీ అధ్యక్షులు గుండపనేని నాగేశ్వరరావు, విలాస కవి నర్సరాజు, మాజీ అధ్యక్షులు ఈద నాగిరెడ్డి, గట్ల కోటేశ్వరరావు, బొట్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల మరమ్మతులకు సొసైటీ సహకరించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

సీసీకెమెరాల మరమ్మతులకు సొసైటీ సహకరించాలని డీఎస్పీ ప్రకాష్ అన్నారు.సోమవారం తన కార్యాలయంలో సీసీ కెమెరాల సొసైటీ సభ్యులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు.గతంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు మరమ్మతులకు గురయ్యాయని, తిరిగి వాటి నిర్వహణను పునరుద్ధరించేందుకు సొసైటీ సహకారం అందించాలని కోరారు.సీసీకెమెరాలు సమర్థవంతంగా పనిచేసే విధంగా చర్యలు చేపట్టామని తెలిపారు.పూర్తిస్థాయి కార్యాచరణకు తిరిగి సొసైటీ సభ్యులతో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో సీఐ రాము, సీసీ కెమెరాల సొసైటీ అధ్యక్షులు భరత్‌రెడ్డి, అడ్వయిజరీ కమిటీ సభ్యులు డాక్టర్ సుబ్బారావు, శ్రీపతిరెడ్డి,మేళ్లచెర్వు కోటేశ్వర్‌రావు, కోమరిగిరిరంగారావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్ హ్యాట్రిక్ విజయం ఖాయం

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ హ్యాట్రిక్ విజయం ఖాయమని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరుస్తూ కార్యకర్తలను కంటికి రెప్పలాగా కాపాడుకుంటున్న వ్యక్తి ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు నియోజకవర్గానికి అత్యధిక నిధులు తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యేకే దక్కిందన్నారు.గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న తుంగతుర్తి నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే కిశోర్ నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధిపథంలో దూసుకుపోతుందన్నారు.రానున్న శాసనసభ ఎన్నికల్లో ప్రజలందరూ మద్దతుగా నిలిచి అత్యధిక మెజారిటీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు.

గాలికుంటు వ్యాధి టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

పశువుల ఆరోగ్యం పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని,ప్రభుత్వం కల్పించే గాలి కుంటువ్యాధి టీకాలను పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గుండగాని కవితారాములుగౌడ్ కోరారు.సోమవారం మండలపరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా ఏర్పాటుచేసిన వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఈ మేరకు పశువులకు వ్యాధి సోకినప్పుడు పాలదిగుబడి తగ్గి పశు పోషకులకు నష్టం వాటిల్లుతుందన్నారు.పశువులు గాలికుంటు వ్యాధి బారిన పడకుండా ప్రభుత్వం ఉచితంగా వ్యాక్సినేషన్ అందిస్తుందన్నారు.ప్రతి రైతు అపోహలను వీడి ముందస్తుగా పశువులకు వ్యాక్సిన్ వేయించాలని కోరారు.గ్రామంలో మొత్తం 48 పశువులకు టీకాలు వేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటిసైదులు,సర్పంచ్ మామిడి వెంకన్న, ఎంపీటీసీ మట్టిపల్లి కవితకుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, మండల పశువైద్యాధికారి డాక్టర్ నరేష్, వెటర్నరీ అసిస్టెంట్ రవి, గ్రామస్తులు రాములు, జలంధర్, కిషన్ పాల్గొన్నారు.



చిలుకూరులో...

చిలుకూరు: మండలవ్యాప్తంగా ఉన్న పశు రైతులు తమ పశువులకు ప్రతి ఒక్కరు గాలి కుంట నివారణ వ్యాధి ఇంజక్షన్లను వేయించుకోవాలని ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య అన్నారు. మండలకేంద్రంలో గాలికుంట నివారణ టీకాలను ప్రారంభించి మాట్లాడారు.మండలవ్యాప్తంగా 12,000 పశువులు ఉన్నాయని,పాడిరైతులు సకాలంలో స్పందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, మండల పశు వైద్యులు డాక్టర్ వీరారెడ్డి,డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ షరీఫుద్దీన్, ఆనంద్, పాలకేంద్రం చైర్మెన్ నెల్లూరు నాగేశ్వరరావు,ఉపేందర్‌రావు, వెంకన్న, వాణి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : గాలికుంటు వ్యాధి నివారణకు మండల కేంద్రంలోని వెటర్నరీ ఆసుపత్రిలో పశు వైద్యాధికారి శ్రీజ ఆధ్వర్యంలో పశువులకు టీకాలను వేశారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ స్వరూప్, పశు వైద్యసిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : పశువులలో ముందస్తుగా వ్యాధులు రాకుండా గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్ అన్నారు.మండలంలోని కుంచమర్తి గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉగ్గం ఉపేంద్ర లింగరాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు దుబ్బాక ఎల్లారాజుయాదవ్, డాక్టర్ అర్జున్, సిబ్బంది పద్మ,యాకయ్య, స్వప్న నాయకులు మన్నెవెంకన్న, మన్నె లింగయ్య, ముదిగొండ వెంకన్న, సాయిచందు తదితరులు పాల్గొన్నారు.

నాగారం : ప్రభుత్వం అందించే ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కూరంమణి వెంకన్న అన్నారు.మండలపరిధిలోని ఫణిగిరి గ్రామంలో ఉచిత గాలికుంటు నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య పశుసంవర్ధక అధికారి డి.శ్రీనివాసరావు, తుంగతుర్తి సహాయ సంచాలకులు రవిప్రసాద్, సర్పంచ్ గట్టు నర్సింహారావు,మండల పశు వైద్యాధికారి బత్తుల రవి,జేవీవో నాగరాజు, ఎల్ఎస్ఏ టి.మురళి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బీసీ, మైనార్టీలను మోసం చేస్తున్న కేసీఆర్

నవతెలంగాణ-తిరుమలగిరి

బీసీ మైనార్టీ బంధు పేరుతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలను మరోసారి మోసం చేస్తున్నారని కాంగ్రెస్ అనుబంధ మైనార్టీ సెల్ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు ఎండి హఫీజ్ ఆరోపించారు.సోమవారం ఆయన తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు.దళిత బంధు పేరుతో దళితులకు రూ.10 లక్షలు ఇచ్చిన కేసీఆర్ మైనార్టీలకు రూ.లక్ష ఇవ్వడంలో ఉన్న ఆంతర్యమేంటని ప్రశ్నించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ కొత్తపల్లి ఉపేందర్, గిరిజన సెల్ మండలఅధ్యక్షులు ప్రేమ్‌ప్రసాద్, కోటినాయక్‌తండా సర్పంచ్ రామోజీ తదితరులు పాల్గొన్నారు.



ప్రయివేటు పాఠశాలల్లోని ఫీజుల నియంత్రణకు కమిటీ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ- భువనగిరి రూరల్

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు పాఠశాలల్లో అడ్మిషన్ ఫీజు, డొనేషన్లు, టర్మ్ ఫీజుల పేరుతో అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని, ఫీజుల నియంత్రణకు జిల్లా స్థాయిలో ఒక కమిటీ ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ కోరారు. సోమవారం కలెక్టర్ పమేలా సత్పతికి కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ ల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వడం లేదని తెలిపారు. కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకొని, జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో సమావేశం ఏర్పాటు చేసి, సమస్యలను పరిష్కరించాలని కోరారు.



పశువులకు గాలికుంటు వ్యాధి నివారణా టీకాలు

నవతెలంగాణ -ఆలేరు రూరల్

మండలంలోని కొలనుపాక గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ రాకుండా ఉండడానికి గ్రామ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి సోమవారం టీకాలను వేశారు. పాడి పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొలనుపాక వెటర్నరీ అధికారి శ్రీనివాస్ ,పశు వైద్య సిబ్బంది పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

దళిత బంధు పథకంలో రాజకీయ జోక్యం లేకుండా చూడాలని ధర్నా

నవతెలంగాణ -భువనగిరి రూరల్

దళిత బంధు పథకంలో రాజకీయ జోక్యం లేకుండా చూడాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ ఎదుట దళిత హకుల పోరాట సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ పమేలా సత్పతికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లంకి మహేష్ , జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల లింగస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇంజ హేమలత,మంచాల సైదులు, జిల్లా నాయకులు దాసరి అంజయ్య, సిరిపంగి బుచ్చయ్య, మంచాల గాలయ్యలు పాల్గొన్నారు.



పీడిత ప్రజల కోసం పనిచేసిన లింగన్న

నవతెలంగాణ -ఆలేరుటౌన్

సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు,విప్లవ ప్రతిఘట నోద్యమ అజ్ఞాత వీరుడు,అమరుడు పూనేం లింగన్న పీడిత ప్రజల కోసం పని చేశారని ఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ అన్నారు. సోమవారం పట్టణంలో ఆ పార్టీ కార్యాలయంలో లింగన్న నాలుగో వర్ధంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డివిజన్ కార్యదర్శి బి. కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2019లో భూటకపు ఎన్ కౌంటర్ లో లింగన్న నేల రాలినప్పటికి, ప్రజల గుండెల్లో సజీవంగానే ఉన్నాడని,పీడిత ప్రజల విముక్తి కోసం సాగుతున్న ప్రజా పోరాటాలలో వెలుగునిస్తూనే ఉన్నాడని చెప్పారు .ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఆర్.సీత,పద్మ సుదర్శన్, అంజయ్య, పాకాల నరేష్,ఆర్.ఉదయ్, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా మట్టి తవ్వకాలు... పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-నాగార్జునసాగర్



ఫైలాన్ కాలనీలోని స్మశానవాటిక పక్కనే ఉన్న వైకుంఠదామం ఖాళీ స్థలంలో మట్టి అక్రమంగా తరలిపోతోంది. ఇంత జరుగుతున్నా ఫారెస్ట్, ఇరిగేషన్ అధికారులు చోద్యం చూస్తుండడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ నాగార్జునసార్ డివిజన్ పరిదిలోని ఫైలాన్ కాలనీ వైకుంఠదామం దిగువ ప్రాంతం నుండి అక్రమార్కులు పట్టపగలు జేసిబీతో ట్రాక్టర్లపై మట్టిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. స్వంత అవసరాలకో, ప్రభుత్వ అవసరాలకో కాకుండా వ్యాపారం చేసేందుకు మట్టిని పట్టపగలు తరలిస్తున్నారు. లోతైన గుంతలు పెట్టి మట్టిని వందల ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. అక్రమంగా మట్టిని తరలిస్తున్న అటవీశాఖ అధికారులు చూడనట్లుగా వ్యవహరిస్తుండటం విశేషం. ఈమట్టి తవ్వకాలు ఎక్కడో కాదు బహుళార్థసాధక ప్రాజెకైన నాగార్జునసాగర్ ఎర్త్ డ్యాం దిగువననే ఈ అక్రమాలు జరుగుతున్నాయి. అత్యవసర సమయంలో ఎర్త్ డ్యాంకు మట్టి అవసరమైతే దగ్గరి ప్రాంతంలో ఎక్కడ దొరికే పరిస్థితి లేకుండా పోతుంది. గతంలో రోడ్డువెంట కూడా 5 నుండి 10మీటర్ల లోతు గుంతలు పెట్టి మట్టిని కొందరు అక్రమార్కులు మట్టిని తరలించడం జరిగింది. రోడ్డువెంట కంపచెట్లను చాటు చేసుకోని మట్టిని తవ్వకాలను చేపట్టారు. ఈ ప్రాంతంలో వాహనాలు రోడ్డు దిగితే అక్రమార్కులు చేపట్టిన గుంతలోకి వాహనాలు పల్టీకొట్టే విధంగా గుంతలు ఏర్పడ్డాయి. మట్టిని తరలించే వారిని ప్రశ్నించగా ఫారెస్ట్ అధికారులు అనుమతితోనే ఎప్పటినుండో మట్టి తోలుకుంటున్నామనే సమాదానం రావడం ఆశ్యర్యానికి గురిచేస్తుంది.. కేవలం అటవీశాఖ అధికారుల కనుసన్నలలో మేలుగుతూ వారే మట్టిని విక్రయిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.అటవీ శాఖ అధికారులను వివరణ కోరగా ఇది ఎన్ఎస్పీ పరిధిలో ఉన్నట్టుగా ఉందని దీనిపై అధికారులతో విచారిస్తామని తెలిపారు. సంబంధిత భూమి ఎవరి ఆధీనంలో ఉందొ తెలియని పరిస్తిలో అధికారులు ఉంటటం, ఈలోపు అక్రమార్కులు తమ పని తాము చేసుకుంటూ యధేచ్ఛగా మట్టిని తరలించి తమ పంతాన్ని నేగ్గించుచుకుంటారని స్థానికులు వాపోతున్నారు.

త్వరలో కాంగ్రెస్‌లో చేరనున్న చింతల

నవ తెలంగాణ- భూదాన్‌పోచంపల్లి

త్వరలో కాంగ్రెస్ పార్టీ చేరనున్నట్టు చింతల వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. సోమవారం పోచంపల్లి కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలను కలిసి తన మనసులో ఉన్న మాటను తెలిపారు . కాంగ్రెస్ పార్టీ కోసం ప్రాంత నాయకులు కృషి చాలా బలంగా ఉందని కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు మండల నాయకత్వం ప్రతిష్టంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేశం, తడక వెంకటేశం ,మరి నరసింహారెడ్డి,నాయకులు పాల్గొన్నారు.



పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తాం

రానున్న అసెంబ్లీ ఎన్నికలలో భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఎవరిని నియమించిన వారి గెలుపు కోసం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కృషి చేస్తామని పోచంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేష్ యాదవ్ అన్నారు సోమవారం మండల పరిధిలోని జూలూరు శుభం ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు వ్యక్తికి పనిచేయకుండా పార్టీ కోసం పనిచేయాలని అన్నారు. గత 40 సంవత్సరాలుగా నియోజకవర్గంలో పార్టీని కాపాడుతూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశామన్నారు రానున్న ఎన్నికలలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు .కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేశం సింగిల్ విండో మాజీ చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి అని రెడ్డి జగన్ రెడ్డి భారత లవ కుమారి బండారు ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సదరం క్యాంపు రెన్యూవల్ కోసం దరఖాస్తులు

నవతెలంగాణ -భువనగిరి రూరల్

ఆగస్టు 2023 మాసంలో సదరన్ క్యాంపు రెన్యువల్ దరఖాస్తులు, కొత్తగా సదరం సర్టిఫికెట్ కావాలనుకునేవారు సంబంధిత మండలాలలో మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని డీఆర్‌డీఓ టి నాగిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఆర్థోపెడిక్ (శారీరక లోపం) కలవారు ఈ నెల10వ తేదీ, ఆగస్టు 19వ తేదీ, ఆగస్టు 26వ తేదీలలో క్యాంపులు నిర్వహించినట్లు, ఒక్కొక్క స్లాట్ లో కొత్తవి 40, ఒక్కొక్క స్లాట్లలో రెన్యువల్స్ 10 ఉన్నట్లు, కంటిలోపం కలవారు ఆగస్టు 8వ తేదీ 25వ తేదీన క్యాంపుకు రావాలని, ఒక్కొక్క స్లాట్ లో కొత్తగా 15, ఒక్కొక్క స్లాట్ లో రెనేవల్ కోసం పది ఉన్నట్లు, మానసిక రుగ్మత కలవారు ఆగస్టు 4వ తేదీన క్యాంపునకు హాజరు కావాలని ఒక్కొక్కటి కొత్త స్లాట్ లో 30 మంది, రెన్యూవల్ కోసం 30 స్లాట్ లో ఉన్నట్లు తెలిపారు. వినికిడి లోపం కలవారు ఆగస్టు 22వ తేదీన , కొత్తవి 40 స్లాట్లు, రేనీవుల్ కోసం పది స్లాట్ లు ఉన్నట్లు తెలిపారు. మోకాళ్ల నొప్పులు, వంటి నొప్పులు, ముసలితనంతో బాధపడుతున్న వారు , గుండె , లివర్, క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ బ్లడ్ క్యాన్సర్, దీర్ఘకాలిక రోగాలు ఉన్నవారు సదరం క్యాంపుకు హాజరు కాకూడదని కోరారు. అర్హత ఉన్న వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, డాక్టర్ల బృందం పరీక్ష నిర్వహించి వికలాత్వ శాతాని నిర్ధారించిన తర్వాతనే సదరం సర్టిఫికెట్ ఇవ్వబడుతుందన్నారు. క్యాంపు రోజు డాక్టర్ అత్యవసర పరిస్థితిలో అందుబాటులో లేకుంటే ఆ రోజు జరిగే క్యాంపును రద్దు చేయబడుతుందని, మీసేవ కేంద్రాలలో బుక్ చేసుకున్న తేదీ నాడు మాత్రమే దివ్యాంగులు భువనగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కి ధ్రువపత్రాలతో ఆధార్ , రేషన్ , ఓటర్ కార్డు, డాక్టర్ రిపోర్టులు తీసుకొని సదరన్ క్యాంపునకు హాజరు కావాలని కోరారు.

కులవృత్తులకు లక్ష రూపాయలు నిధులు వెంటనే విడుదల చేయాలి

- తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం

నవతెలంగాణ- భువనగిరి రూరల్

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కులవృత్తులకు రూ. లక్ష ఆర్థిక సహకారం పథకాన్ని పారదర్శకంగా అందించాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు వడ్డెమాను బాలరాజ్, వడ్డేబోయిన వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ అభివృద్ధి అధికారి పి. యాదయ్య కి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ అందజేస్తున్న ఆర్థిక సహకారం పథకంలో రాజకీయ జోక్యం లేకుండాఅందించాలన్నారు .అదరఖాస్తు చేసిన లబ్దిదారులందరికీ వెంటనే చెక్కులు మంజూరు చేయాలని కోరారు.

దేశెట్టి రామచంద్రయ్య సంతాప సభ

నవ తెలంగాణ- ఆలేరు టౌన్

సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యాలయంలో జరిగిన సంతాప సభ అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి, ఆ పార్టీ సీనియర్ నాయకులు దేశెట్టి రామచంద్రయ్య ఇటీవల ఆనారోగ్యంతో మృతిచెందాడు. సోమవారం ఆలేరు పట్టణంలో సోమవారం ఆ పార్టీ కార్యదర్శి మామిడాల బిక్షపతి ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళ్లెపు అడివయ్యా, ఇక్కిరి సహదేవ్ , గడ్డం నాగరాజు , శికిలం కుమారస్వామి, ఇక్కిరి బీరయ్య, ఇక్కిరి శ్రీనివాస్, ఎలగందుల సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.



2లక్షల బీమా చెక్కు అందజేత

నవతెలంగాణ -భువనగిరి రూరల్

భువనగిరి మండలం కేసారాం గ్రామానికి చెందిన బీఆర్ ఎస్ కార్యకర్త కాశపాక ఎల్లేశ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. పార్టీ తరుపున జీవిత బీమా పథకం ద్వారా ఎల్లేశ్ సతీమణి బలమణికి సోమవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి రూ.2లక్షల చెక్కును అందజేశారు. వారి ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుబ్బురు బీరు మల్లయ్య, ఆ పార్టీ మండల అధ్యక్షులు జనగాం పాండు, ఓం ప్రకాష్ గౌడ్, అబ్బగాని వెంకట్ గౌడ్, గౌరారం నరేష్, జీలుగు సతీష్ పవన్ లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల ముఖ్యకార్యకర్తల సమావేశం

నవతెలంగాణ- భువనగిరి రూరల్

కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కేంద్రంలోని రహదారి బంగ్లాలో ఏర్పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు పంజాల రామాంజనేయ గౌడ్, పీసీసీ కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, డీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి గోద శ్రీనివాస్ గౌడ్ , వడపర్తి సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి, చిక్కుల వెంకటేశం మాట్లాడారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ అలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల ను వ్యతిరేకిస్తూ ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ అధికారం రావడం కోసం నిరంతరంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నానం పద్మ కృష్ణ గౌడ్,చిన్నం శ్రీనివాస్, జక్కుల స్వామి, నుచు నాగయ్య యాదవ్, సిరికొండ శివకుమార్ గుమ్మడల్ రమేష్, మచ్చ నరసింహ మంగ ప్రవీణ్, చుక్క స్వామి, తదితరులు పాల్గొన్నారు.

తీజ్ పండుగ వేడుకలు

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

జిలకర కుంట తండా గ్రామంలో బంజారా ఆడపడుచుల ఆరాధ్యమైన తొమ్మిది రోజుల తీజ్ పండుగ సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సోమవారం గ్రామ సర్పంచ్ కుర్ర పకీర మాట్లాడారు. గ్రామంలో అమ్మాయిలు తొమ్మిది రోజులు ఉపవాసం ఉండి ఎంతో పవిత్రతో ఈ పండుగను నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రవీందర్, లక్ష్ముడు, హరిచంద్ర, చందు, హాథిరాం, సైదా, తులస, శీను, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపు, పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలంలోని రోటి గడ్డ తండా గ్రామపంచాయతీకి నూతనంగా రేషన్ షాప్, నూతనంగా పోలింగ్ బూత్ మంజూరు చేయాలని రోటిగడ్డ తండా సర్పంచ్ పద్మపూల్ సింగ్, చాకలిశేరుపల్లి సర్పంచ్ కేశవాణి సత్తయ్య స్థానిక తహసిల్దార్ విశాలాక్షికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన గ్రామపంచాయతీలో ఏర్పాటులో భాగంగా జనాభా దామాషా ప్రకారం మరో రేషన్ దుకాణాన్ని మంజూరు చేసి ప్రజలు ఇబ్బంది పడకుండా చేయాలని కోరారు. స్థానిక ఎలక్షన్‌లో జరిగినప్పుడు పోలింగ్ బూత్ దూరంగా ఉందని నూతనంగా పోలింగ్ బూతును ఏర్పాటుచేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. వారి వెంట సిరిసవడ మల్లేష్ తదితరులు ఉన్నారు.

కార్మికుల వేతనాలు పెంచాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజ్, హాస్టల్‌లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్, శానిటేషన్ కార్మికుల వేతానాలు పెంచాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలక్టర్ కర్ణన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు నెలలుగా కార్మికులకు వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. టెండర్లు సక్రమంగా నిర్వహించటం లో కాలేజీ యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్య వైఖరి అవలంబించిదని ఆయన ఆరోపించారు.తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించాలి కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్కే. జమీర్ ,ఎండి. జకీర్, అండాలు, శ్రీనివాస్,విజయ, ఉమా, రేణుక, కవిత చంద్రమ్మ ,కోటేశ్వరి, సీతా, లక్ష్మి ,శిల్ప, కృష్ణవేణి, శిల్ప,కనక లక్ష్మి,కరుణ ,ఇద్దమ్మ మంగమ్మ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ఇటీవల అనారోగ్యంతో మరణించిన ముషం కార్తీక్ కుటుంబానికి అతని తండ్రి ముషం లక్ష్మీనారాయణ క్లాస్మేట్స్, 1998 -99 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు సోమవారం 22,600 రూపాయలను ఆర్థిక సాయం చేశారు. ఈ ఆర్థిక సహాయం చేసిన తోటి విద్యార్థులకు లక్ష్మీనారాయణ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెరిపోతుల సత్యనారాయణ, బడుగు శివకుమార్, పొలాస కన్నయ్య చారి, మాస నరేష్, ఉపేందర్ రెడ్డి, అబ్దుల్ కాసిం తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహానికి సర్కిల్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



జిల్లా కేంద్రంలోని పెద్ద గడియారం చౌరస్తా నుండి చర్లపల్లి బైపాస్ వరకు ఉన్న విగ్రహాలన్నింటికీ ఉన్న విధంగా టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి కూడా మెట్లతో కూడిన సర్కిల్ ఏర్పాటు చేయాలని టిడిపి నల్గొండ పట్టణ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు సోమవారం కలెక్టర్ కర్ణన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో అన్ని విగ్రహాలకు ఇచ్చిన ప్రాధాన్యతను ఎన్టీఆర్ విగ్రహానికి కూడా ఇవ్వాలని కోరారు.

సుందర్‌రెడ్డికి నివాళులు

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ వాస్తవ్యులు కోట్ల సుందర్‌రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని సోమవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ కోటిరెడ్డి సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ,హీరే కార్ రమేష్ జి,శిరీష మోహన్ నాయక్,ముంగతా నాయక్, ఆదాస్ విక్రమ్,అడ్వకేట్ శ్రీనివాస్, వల్లపు రెడ్డి,సుదర్శన్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, శివ,అంజి,నాగార్జున,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ సంఘటన నిందితులను శిక్షించాలి

మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు కృపాదానం

నవతెలంగాణ-మర్రిగూడ

మణిపూర్ రాష్ట్రంలోని కాంగ్ ఫోక్స్ జిల్లాలో కుకి తెగకు చెందిన ఇద్దరు క్రైస్తవ మహిళలపై జరిగిన అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలని మండల పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు బి. కృపాదానం డిమాండ్ చేశారు. సోమవారం మర్రిగూడ మండల కేంద్రంలో క్రైస్తవ శాంతియుత ర్యాలీ సందర్భంగా ఆయన మాట్లాడారు. రెండు నెలలుగా కుకీ తెగకు చెందిన క్రైస్తవులపై అత్యాచారాలు, హింస ఖండ, జరుగుతున్న ప్రధాని స్పందించకపోవడం, నేటికీ నిందితులను అరెస్టు చేయకపోవడం వలన కేంద్ర ప్రభుత్వం,మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్య తీసుకొని నిందితులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఈదుల బిక్షంరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూడిద సురేష్ ర్యాలీకి సంఘీభావం తెలిపి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పాస్టర్లు అబ్రహం,గ్యార ప్రకాష్, కృపాకర్, ఏసు రత్నం, వివిధ ప్రజా సంఘాల నాయకులు, క్రైస్తవ సోదరీ, సోదరీమణులు, తదితరులు, పాల్గొన్నారు.

రైతు బంధు, బీమా ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

• ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-చింతపల్లి

దేశంలో రైతు బంధు, రైతు భీమా ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం మన ఊరు -మన ప్రభుత్వం-మన పథకాలు" కార్యక్రమం భాగంగా చింతపల్లి మండలం హెూమ్మంతాలపల్లి గ్రామంలో రూ. 25లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రవీంద్రకుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....రైతుల బాధలు తెలిసిన నాయకుడు కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ గొపిడి కిష్టారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్‌రావు, చింతపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, మండల సర్పంచ్ల పోరం అధ్యక్షులు గున్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు పేదిరాజ్, జర్పుల నిర్మల రాజునాయక్, మాజీ సర్పంచ్ బత్తిని మధుసూదన్‌రెడ్డి, ప్రదాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్‌రావు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు నట్వ గిరిధర్, మండల పార్టీ ప్రచార కార్యదర్శి వర్కాల గ్రామ సర్పంచ్ వింజమూరి రవి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలే పార్టీకి నిజమైన బలం



కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీ నిజమైన బలం అని ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ తెలిపారు. సోమవారం చింతపల్లి మండలం హెూమ్మంతాలపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ఆవిష్కరించారు. అనంతరం హెూమ్మంతాలపల్లి గ్రామానికి చెందిన రఘుపతిరావు బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిబద్ధత ఉన్న కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొపిడి కిష్టారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్య సాగర్ రావు, మండల సర్పంచ్ల పోరం అధ్యక్షులు గున్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ బత్తిని మధుసూదన్ రెడ్డి,ప్రదాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయాలి

-మెగావత్ చందునాయక్

నవతెలంగాణ-మర్రిగూడ

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయల రుణమాఫీని ఏకకాలంలో చేయాలని గిరిజన విద్యార్థి సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు మెగావత్ చందునాయక్ అన్నారు. సోమవారం మర్రిగూడ మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 40 లక్షల మంది రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేయాల్సి ఉందని, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అసలు కంటే వడ్డీ ఎక్కువ కావడం తో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సీజన్లో రుణాల పొందాలంటే బ్యాంకర్లు కొత్త రుణాలు ఇవ్వడం లేదని తద్వారా రైతుకు పెట్టుబడి భారం పెరుగుతుందన్నారు.ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఏక కాలంలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాశీ, రంజాన్, శంకర్ చారి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ సీఐగా నాగభూషణం

నవతెలంగాణ-దేవరకొండ



దేవరకొండ సీఐగా నాగభూషణం సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో సీఐగా పనిచేసిన శంకర్ బదిలీపై హైదరాబాదు వెళ్లారు. గత 20 రోజుల నుండి దేవరకొండకు సీఐ ఎవరు రాకపోవడంతో సూర్యాపేట జిల్లా ఎస్‌బీలో పనిచేస్తున్న నాగభూషణం సిఐగా దేవరకొండకు బదిలీ అయ్యారు. గతంలో చందంపేట, చింతపల్లి పోలీస్ స్టేషన్లలో ఎస్సైగా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలకు ప్రజలు సహకరించాలని కోరారు.

కలెక్టర్‌ను కలిసిన గోపాలమిత్ర సర్వీసెస్ అసోసియేషన్ నాయకులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

గోపాలమిత్ర సర్వీస్ అసోసియేషన్ నాయకులు సోమవారం జిల్లా నూతన కలెక్టర్ ఆర్వీ.కర్ణన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆవు దూడ ప్రతిమను అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గోపాలమిత్ర సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షుడు చేరుకు శ్రీనివాస్, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు యంలంముళ్ళ శంభులింగం, రాష్ట్ర ప్రచార కార్యదర్శి యాదగిరి, సభ్యులు నర్సింహులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

మండలంలోని అజ్మాపురం గ్రామంలో ఆగస్టు 3 తేదిన ఉదయం 8గంటలకు నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర నిర్వహిస్తున్నట్టు స్థానిక సర్పంచ్ ఆదిరాల నగేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నరాలకు, ఎముకలకు, కంటికి, ఇతర సమస్యలకు సంబంధించిన వైద్య నిపుణులు వస్తున్నారని, ఈ అవకాశాన్ని పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకొని, తమ ఆరోగ్య సమస్యలను నివృత్తి చేసుకొని మందులు పొందాలని తెలిపారు.



కేసీఆర్, ఎమ్మెల్యే చిరుమర్తి చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

బడుగు బలహీన విద్యార్థులుల అభ్యున్నతి కోసం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు వసతి గృహం సౌకర్యాలు కల్పించినందుకు కానీ బి ఆర్ఎస్ వి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేశ్వరం శోభన్ బాబు ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో: లింగస్వామి, కృష్ణ, తేజ, మహేష్, నరేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం

నార్కట్ పల్లి పట్టణంలో నూతనంగా జూనియర్ కళాశాల , హాస్టల్ వసతి ఏర్పాటుకృషి చేసినందుకు గాను ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చిత్రపటానికి సోమవారం నార్కట్ పల్లి పట్టణ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు నడింపల్లి మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల ఆవరణలో చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు వెంకట్ గౌడ్, యువ నాయకులు నడింపల్లి నరేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు శాంతిరెడ్డి, ఎన్నపెళ్లి శశిధర్ రెడ్డి, వడ్డేపల్లి నాగరాజు, మంద రవి, హేమంత్, అజయ్, జట్టి వెంకన్న, సతీష్, నాగరాజు,తదితర యువ నాయకులు మరియు కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులు పాల్గొన్నారు.

బాలలకు స్వేచ్ఛ, వికాసం కల్పించాలి

జిల్లా ఎస్పీ అపూర్వ రావు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నిరాదరణకు గురైన, తప్పిపోయిన, వెట్టి చాకిరికి గురౌవుతున్న బాలబాలికలను గుర్తించి వారిని సంరక్షించడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముష్కాన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయని జిల్లా ఎస్పీ కే.అపూర్వరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 1వ తేదీ నుండి నల్గొండ జిల్లా వ్యాప్తంగా నెల రోజులుగా నిర్వహించిన ఆపరేషన్ ముష్కన్-9 కార్యక్రమం ద్వారా 85 మంది బాలలను గుర్తించి 80 క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగినది అన్నారు. ఎవరైనా బాలల స్వేచ్ఛకు, వికాసానికి భంగం కలిగించిన, వెట్టి చాకిరీ చేయించినా అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. పరిశ్రమలు, బ్రిక్స్ తయారీ, హెూటల్స్, లాడ్జ్, మినరల్ వాటర్ సప్లై, దుకాణాలు, ధాబాలు ఇలా ఎక్కడైనా పిల్లలు వెట్టి చాకిరీకి గురైతే సంభందిత యాజమాన్యాలపై కేసులు నమోదు తప్పవు అని హెచ్చరించారు. నెల రోజులుగా జిల్లాలో సబ్ డివిజన్ వారీగా మూడు పోలీస్ టీమ్స్ పని చేయడం జరిగిందని, లేబర్, చైల్డ్ కేర్, రెవెన్యూ, హెల్త్, ఐసిడిఎస్, శిశు సంక్షేమం అధికారులతో సమన్వయంగా కలిసి పని చేశారని పేర్కొన్నారు. నిరాదరణకు గురైన, తప్పిపోయిన పిల్లలు ఉన్న, వెట్టి చాకిరీకి గురవుతున్న పిల్లల వివరాలను పోలీసులకు, చైల్డ్ కేర్ వారికి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు. ఇలాంటి పిల్లలను గుర్తించి పోలీస్ బరోసా సెంటర్, షీ టీమ్స్, డివిజన్ అధికారుల ద్వారా పిల్లలకు, తల్లిదండ్రులు, ఇండస్ట్రియల్ యజమానులకు కౌన్సిలింగ్ ఇస్తున్నామని తెలిపారు.



ముంపు ఇండ్లను పరిశీలించిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ బృందం

నవతెలంగాణ - భువనగిరి

తెలంగాణ దళిత కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు నాగరిగారి ప్రీతం ఆదేశానుసారం భారీ వర్షాలతో వరదలతో ముంపునకు గురైన పట్టణంలోని శివనగర్ కుమ్మరివాడ ప్రాంతానికి సంబంధించిన ఇండ్లను సోమవారం కాంగ్రెస్ జిల్లా కమిటీ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ ఆధ్వర్యంలో పరిశీలించారు. వారికి నిత్యావసర సరుకులు బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పులిగిల్ల బాలయ్య, కొండాపురం గణేష్, కొల్లూరి రాజు, వడిచర్ల శరత్ యాదవ్, ప్రశాంత్, సురేష్, ఎల్లారెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సురేష్

నవ తెలంగాణ-భువనగిరి రూరల్

మండలం పరిధిలోని చందుపట్ల గ్రామానికి చెందిన బీదరకంటి సురేష్ ను యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ జిల్లా అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ సోమవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేస్తున్న సేవలను గుర్తించి నన్ను జిల్లా ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించిన జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ కి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు నాగరి ప్రీతంకి భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి నియోజకవర్గ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, పోత్నక్ ప్రమోద్ కుమార్ ,తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీకృష్ణ యాదవ సంఘం మండల అధ్యక్షులుగా శంకర్ యాదవ్

నవతెలంగాణ -భువనగిరి రూరల్

భువనగిరి మండలం శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షులుగా వడాయి గూడెం గ్రామానికి చెందిన చుక్కల శంకర్ యాదవ్ ను ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేష్ యాదవ్ తెలిపారు . ప్రధాన కార్యదర్శిగా బాత్క అశోక్ యాదవ్ , ఉపాధ్యక్షులు బొడ్డు ఐలయ్య యాదవ్ సంయుక్త కార్యదర్శి ఉడుత జంగయ్య యాదవ్, సహాయ కార్యదర్శి బినబోయినా నరేష్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సిరమైన వెంకటేష్ యాదవ్, ఉపాధ్యక్షులు గుండెబోయిన సురేష్ యాదవ్ , సంయుక్త కార్యదర్శి ఆవిశెట్టి రమేష్ యాదవ్, కార్యదర్శి కావడి స్వామి యాదవ్, కార్యదర్శి పోతుల వెంకటేష్ యాదవ్, ఎరబోయిన రమేష్ యాదవ్ , సీనియర్ నాయకులు సింగనమైన సత్యనారాయణ, చిరంజీవి, నరాల వెంకటస్వామి, రేకల రమేష్, ఎల్లల బాలమల్లేష్, చుక్కల దుర్గయ్య, కాసాని వెంకటేష్, శెట్టి శ్రీకాంత్, దండబోయిన బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

గణేష్‌కు సేవా భూషణ్ అవార్డు

నవతెలంగాణ- రామన్నపేట

ఆర్టీఐ సంరక్షణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర నియామకాల ఇన్‌చార్జిగా పని చేస్తున్న మండలంలోని కొత్తగూడెం (లక్ష్మాపురం) గ్రామానికి చెందిన బత్తుల గణేష్‌కు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆలూరి కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ 21వ వార్షికోత్సవం సందర్భంగా సమాచార హక్కు చట్టం సేవా భూషణ్-2023 అవార్డు ఎంపిక చేశారు. సమాచార హక్కు చట్టం-2005 ప్రకారం అవినీతి పై పోరాడుతూ, చట్టం అమలుకు ఎంతో కృషి చేస్తున్నందుకు గాను సమాచార హక్కు చట్టం సేవా భూషణ్ -2023 అవార్డు కి ఎంపిక చేసినట్లు సంస్థ ఫౌండర్ డాక్టర్ ఆలూరి విల్సన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అవార్డు ను ఆగస్టు 1న శ్రీ త్యాగరాయ గాన సభ కళాదీక్షితులు కళ వేదిక చిక్కడపల్లి, హైదరాబాద్ లో ఈ అవార్డు ను అందుకొనునున్నట్లు బత్తుల గణేష్ ఈ సందర్భంగా తెలిపారు.

'జీపీకార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ -అడ్డగూడూర్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, చర్చలు జరపాలని బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య డిమాండ్ చేశారు. సోమవారం గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె కు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కడియం సోమన్న , మాజీ అధ్యక్షులు మేకల ఇమ్మానియేల్, కన్వీనర్ కూరాకుల వెంకన్న, లింగాల శ్యాంసుందర్ రెడ్డి , తుంగతుర్తి నియోజకవర్గం కన్వీనర్ కాప రవి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పెరుగుతున్న మత్స్య సంపద

- సంతోషంలో మత్స్య కార్మికులు
- 152 మత్స్య సహకార సంఘాలు.
- 10 మహిళా మత్స్య పారిశ్రామిక సంఘాలు

నవతెలంగాణ - భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో మత్స్య సంపద గతంలో కంటే అధికంగా పెరుగుతుంది. చెరువులలో చేపలతోపాటు రొయ్యల పిల్లల పెంపకం కొనసాగుతుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 161 పెద్ద చెరువులు 954 చిన్న చెరువులు కుంటలు ఉన్నాయి ఇవే కాక మూసీ పరి వాహక ప్రాంతములో 20 ఉన్నాయి. చేప పిల్లల పంపిణీ. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 790 చెరువులలో మూడు కోట్ల చేప పిల్లలు ప్రభుత్వము పంపిణీ చేసింది. ఇది సరిపోదు రావడంలేదని కోట మరింత పెంచాలని మత్స్య కార్మికులు కోరుతున్నారు. సంఘాలలో సభ్యత్వం జిల్లాలో 8929 మంది మత్స్యకారులు జీవనోపాధి పొందుతున్నారు. 2022 23 సంవత్సరమునకు 18.4 లక్షల రొయ్య పిల్లలు 15 చెరువులలో విడుదల చేశారు .152 మత్స్యపారి శ్రామిక సంఘాల్లో 10 మహిళా మత్స్య పారిశ్రామిక సంఘాలు ఉన్నాయి. వీటిలో



నూతనంగా 27 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఏర్పాటు అయినాయి. స్పెషల్ డ్రైవ్ ద్వారా నూతనంగా సుమారు 2000 సభ్యత్వాలు ఇవ్వడానికి వృత్తి నైపుణ్యత పరీక్షలు నిర్వహించనున్నారు. బస్వాపురం ప్రాజెక్టు పూర్తి అయితే పెద్ద ఎత్తున మత్స్య సంపద మరింత పెరిగే అవకాశం ఉంది ఈ ప్రాజెక్టు కాలువల ద్వారా చెరువులు నింపుతుండడంతో నీరు సమృద్ధిగా ఉండి మత్స్య సంపద ప్రస్తుతము కంటే మూడింతలు పెరిగే అవకాశం ఉంది. గ్రామాలలో ఉంటున్న ముదిరాజులకు, గంగాపుత్రులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉంది. మత్స్యశాఖ సొసైటీలకు ఇటీవల ఎన్నికలు జరిగి జిల్లా కమిటీని ఎన్నుకున్నారు.

ప్రమాద బీమా పథకం

ప్రమాద బీమా పథకం కింద ప్రమాదవశాత్తు మృతి చెందిన మత్స్యకారులకు రూపాయలు ఆరు లక్షలు ఇవ్వబడుతుంది. ప్రతిపాదన పంపిచ్చుటకు ఎఫ్ఐఆర్, పోస్ట్ మార్ట్ రిపోర్ట్, డెత్ సర్టిఫికెట్, లీగల్ ఎయిర్ సర్టిఫికెట్ సమర్పించవలసి ఉంటుంది.

మత్స్య సంపద యోజన పథకం.



జిల్లా మత్స్య శాఖ అధికారి రాజారాం

ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద మత్స్యకారులకు మంచినీటి చేపల హేచరీస్ చేపల పెంపకానికి పౌంట్స్ నిర్మాణం రీసైక్లేటర్ ఆక్వా కల్చర్ సిస్టం కేజ్ కల్చర్ ఇన్సులేటెడ్ వాహనంలో సరఫరా మూడు చక్రాల వాహనంల సరఫరా, చిన్న తరహా చేప దాణా మిల్లుల ఏర్పాటు, మత్స్య విక్రయ కేంద్రంలో ఏర్పాటు, చేపల పెంపకానికి ఇన్పుట్ ఇవ్వడం జరుగుతుంది. ఈ పథకంలో మహిళా, షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలకు 60 శాతం, పురుషులకు 40 శాతం సబ్సిడీ ఇచ్చి మత్స్యకారుల ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అవకాశం కల్పించబడుతుంది.

స్కూల్ స్వీపర్లను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ - భువనగిరి

జిల్లా పరిషత్ మండల పరిషత్ స్కూల్లో 50 నుండి 60 సంవత్సరాల నుండి పనిచేస్తూ దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని వారిని వెంటనే పర్మినెంట్ చేయాలని స్కూల్ స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షులు గాదె చంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా పరిషత్ కార్యాలయం ముందు 33 రోజులుగా రిలే నిహార దీక్షలు కొనసాగుతున్నాయి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ స్వీపర్స్ (సిఐటియు) సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేమాను నరసింహ, ఉపాధ్యక్షులు బైరు జంగయ్య, సహాయకార్యదర్శి ఐ. వెంకటేష్, కోశాధికారి తుమూకుంట రమేష్, కార్యవర్గ సభ్యులు బాలమణి, తడక బిక్షపతి, మల్లెల స్వామి, వి బిక్షపతి పాల్గొన్నారు.



కాంగ్రెస్ కార్యకర్తలు మనోధైర్యం కోల్పోవద్దు

నవ తెలంగాణ -వలిగొండ రూరల్

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మనోధైర్యం కోల్పోవద్దని టీపీసీసీ కార్యదర్శి కసుబా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాంగ్రెస్ పార్టీ నుంచి కొందరు నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని వీడారని దాని వల్ల పార్టీకి వచ్చే నష్టం ఏమి లేదని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గం లోని ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఒక సైనికునిలా పనిచేసి పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ పోత్నక్ ప్రమోద్ కుమార్, పంజాల రామాంజనేయులు గౌడ్, గోదా శ్రీనివాస్ గౌడ్, పొట్టెళ్ల శ్యామ్, తుమ్మల యుగంధర్ రెడ్డి, వాకిటి అనంతరెడ్డి, బడుగు సత్యనారాయణ, కందాల రామకృష్ణారెడ్డి, గుండు దానయ్య, సామ రామిరెడ్డి, గూడూరు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వం జర్నలిస్టులకిచ్చిన హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ- ఆలేరుటౌన్

సీఎం కేసీఆర్ జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ సోమవారం ఆలేరు పట్టణంలో రహదారి బంగ్లా వద్ద , టీ యూ డబ్ల్యూ (ఐ జే యూ)నాయకులు డిమాండ్ చేశారు. పోస్ట్ కార్డ్ ఉద్యమ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. టి డబ్ల్యు జె ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు యేలుగల కుమారస్వామి, ములకల రవి మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో పి.మాధవ రెడ్డి,తోట మల్లయ్య,ఖుర్షీద్ పాషా, కొరుటూరు ఉపేందర్,వంగరి శివ కుమార్,భైరి విశ్వనాథం,సామల సిద్దులు,మంచన మల్లేశం,ఎర్రోజు రాజు తదితరులు పాల్గొన్నారు.

డీఈఓ కార్యాలయానికి తాళం వేసి నిరసన

నవతెలంగాణ - భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్నటువంటి ప్రయివేటు పాఠశాలల్లో అధిక ఫీజుల వసూలు చేస్తున్న పట్టించుకోని విద్యాశాఖ నిరసనగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ తుమ్మేటి మహేష్ ఆధ్వర్యంలో వేలాదిమంది విద్యార్థులతో కలిసి జిల్లా విద్యా అధికారి కార్యాలయం కు తాళం వేశారు. నిరసన తెలిపారు. వెంటనే పోలీసులు చేరుకొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూశారు. డీఈవో బయటకు వచ్చి వారం రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆసంఘం జిల్లా అధ్యక్షులు గుండెబోయిన శంకర్, నరాల భాను, సాయికుమార్, రాజ్ కుమార్, సాగర్, అరవింద్, భార్గవి, లక్ష్మీ ప్రసన్న,అర్చన, ప్రణీత, అనూష, మల్లేశ్వరి, వెన్నెల, పూజ, నందిని, శివకుమార్ పరశురాం గౌడ్, శీను పాల్గొన్నారు.

బ్లాక్‌డేగా జాతీయ చేనేత దినోత్సవం

- ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్న పుట్టపాక నేత కార్మికులు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలంలోని పుట్టపాక గ్రామంలో చేనేత మగ్గాలపై తయారు చేసే నిలువు ఇక్కత్ డిజైన్ వస్త్రాన్ని మర మగలపై తయారు చేయడానికి నిరసిస్తూ ఆగస్టు 7 జాతీయ చేనేత దినోత్సవాన్ని పుట్టపాక గ్రామ నేత కార్మికులు బ్లాక్ డే గా పాటించేందుకు సన్నద్ధమవుతున్నారు.పుట్టపాక నేత కళాకారుల ప్రత్యేక నైపుణ్యానికి ప్రత్యేకం నిలువు ఇక్కత్ డిజైన్ వస్త్రాలను కొందరు మాస్ సర్వేవర్లు తమ స్వార్థం కోసం పవర్లూమ్ పై తయారు చేస్తున్నారని ఆరోపించారు.దీని వలన పుట్టపాక చేనేత కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తమ వస్త్రాన్ని కాపీ కొట్టడాన్ని ఆపాలని పుట్టపాక గ్రామంలోని నేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో పలుమార్లు మంత్రి కేటీఆర్,డీడీ వెంకటేశంకు వినతిపత్రాలు అందజేశారు.పుట్టపాక కార్మికుల అభ్యర్థన మేరకు పవర్‌లూమ్‌పై దాడి చేసిన శాఖ అధికారులు పుట్టపాక చేనేత మగ్గాలపై మాత్రమే ఈ వస్త్రాలను తయారు చేయాలని పవర్లూం యజమానులకు హెచ్చరికలు జారీ చేశారు.పవర్‌లూమ్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడంతో తిరిగి తమ వస్త్రాన్ని యథావిధిగా కాపీ కొడుతున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం వల్ల పుట్టపాక,పరిసర ప్రాంతాల చేనేత కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని పుట్టపాక చేనేతకార్మిక సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పుట్టపాక కార్మికులు తయారు చేసే నిలువు ఇక్కత్ డిజైన్ వస్త్రాలు ఖండ అంతర్గతాలు దాటి ఎంతో ప్రత్యేకతను సంతరించుకుందన్నారు.ఇటువంటి వస్త్రాలను పవర్లూమ్ పై తయారుచేసి చేనేత కార్మికుల పుట్టగొడుతున్నా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడానికి నిరసిస్తున్నామన్నారు.ఇటీవల మన దేశ ప్రధాని మోడీ ఫ్రాన్స్ ప్రథమ మహిళకు బహుమతిగా ఇచ్చిన చీర పుట్టపాక చేనేత మగ్గంపై తయారైందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం,అధికారులు స్పందించి పవర్లూమ్ పై నిలువు డిజైన్ వస్త్రాన్ని తయారు చేయడానికి ఆపకపోతే ఆగస్టు 7 జాతీయ చేనేత దినోత్సవాన్ని పుట్టపాకలో బ్లాక్ డేగా ప్రకటిస్తామని చేనేత కార్మిక సంఘం నాయకులు ప్రభుత్వానికి అల్టిమేట్ జారీ చేశారు.ఈ కార్యక్రమంలో పుట్టపాక చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు అవివేణి రాంబాబు,చేనేత గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కే పోతురాజు,కోశాధికారి చెరుపల్లి నాగరాజు, కార్యదర్శి గంజి హరీష్, పలువురు నాయకులున్నారు.

ఆర్టీసీని రక్షించాలి, కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

సీపీఐ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల మూలంగా ఆర్టీసీ మనగాడే ప్రమాదకరంగా మారిందని లిసిపిఐ జిల్లా కార్యదర్శి నెలికంటి సత్యం అన్నారు. సోమవారం ఆర్టీసీని రక్షించండి ప్రైవేటీకరణను ఆపాలి అని సిపిఐ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లికంటి సత్యం మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా ప్రైవేటీకరణ చేస్తూ ఆదాని అంబానీలకు దార దత్తం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం అడుగుజాడలోనే రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రయాణం చేయడం దురదృష్టకరం ఒకపక్క బిజెపి విధానాన్ని నిరసిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ప్రభుత్వ రంగ సంస్థలు కాపాడాలని ఆర్టీసీని బలోపేతం చేసిన దిశగా ఈ ప్రభుత్వం ప్రయాణించాలని ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీలో యూనియన్ లని పునరుద్ధరణ చేసి ప్రజాస్వామిక పరిపాలన సాగించిన దిశలా పాలకవర్గాలు ఉండాలన్నారు వెంటనే యూనియన్ గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు లికె ఎస్ రెడ్డిలి అధ్యక్షతవహించగా ఈ సమావేశంలో లిసిపిఐ సీనియర్ నాయకులు మల్లెపల్లి ఆదిరెడ్డి ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి నగేష్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్ శ్రావణ్ కుమార్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బోల్గురి నరసింహ ఎస్ డబ్ల్యూ ఎఫ్ నాయకులు కే నరసింహ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఏం రెడ్డి మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ గిరి రమా,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి టి వెంకటేశ్వర్లు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగల వెంకటేష్ లెనిన్ఆర్టీసీ నాయకులు శ్యాంసుందర్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డిలి తదితరులు పాల్గొన్నారు.

'పీఆర్టీయూ నాయకులపైన చర్యలు తీసుకోవాలి'

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి మండలంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తక్కువగా ఉండి ఉపాధ్యాయులు ఎక్కువగా ఉన్న పాఠశాలలు చాలా ఉన్నాయని, కాని నాంపల్లి మండల పీఆర్టీయూ నాయకులు మాత్రం రెండు పాఠశాలలను మాత్రమే టార్గెట్ చేసినట్టుగా స్పష్టంగా కనిపిస్తుందని దీనిని టీఎస్‌యూటీఎఫ్ నాంపల్లి మండల కమిటీ ఖండిస్తుందని యూటీఎఫ్ నాంపల్లి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిలువేరు నారాయణ, జంపాల అనిల్‌కుమార్ సోమవారం ప్రకటనలో తెలిపారు. బాధ్యతాయుతమైన ఒక సంఘంలో నాయకులై ఉండి వాస్తవాలను తెలుసుకోకుండా అనాలోచితంగా, అసభ్యకరంగా చిల్లరగా మాట్లాడడం సరికాదని పేర్కొన్నారు. మండల విద్యాధికారిని, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులను బెదిరిస్తున్నట్లుగా మాట్లాడారని తాము బెదిరించినట్లుగా ఎవరు మీకు ఫిర్యాదు చేశారో తెలపాలని ఆధారాలు చూపించాలని లేకుంటే అసత్య ఆరోపణలు చేసినందుకు క్షమాపణలు చెప్పాలని తెలిపారు. వాస్తవంగా నాంపల్లి ప్రాథమిక పాఠశాలలో 51 మంది విద్యార్థులు ఉన్నారని, అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాంపల్లిలో 410 మంది విద్యార్థులు ఉన్నారని అక్కడ ఉన్న విద్యార్థులకు సరిపోయే విధంగా ఉపాధ్యాయులు ఉన్నారని, ఉపాధ్యాయులను వేరే నియోజకవర్గాలకు డిప్యూటేషన్ వేయాకూడదని స్వయంగా జిల్లా విద్యాశాఖాధికారి చెప్పారని తెలిపారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్



గ్రామాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టి పరిశుభ్రంగా ఉంచాలని ఎంపీడీవో జ్యోతిలక్ష్మి అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామంలో ప్రతిరోజు మురుగు కాలువలను శుభ్రం చేయాలని, బ్లీచింగ్ చల్లాలని, మురుగునీరున్న చోట ఆయిల్ బాల్స్ వేయాలని, వారంలో ఒకరోజు డ్రైడేను పాటించాలని సూచించారు. హరితహారం మొక్కలను నాటి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. పంచాయతీ కార్మికులు సమ్మెలో ఉన్నందున బయటి వారిని నియమించుకొని పనులు చేయించాలన్నారు. పెన్షన్ పొందే వారు మృతి చెందినట్లయితే వారి ఎకౌంటును డిలీట్ చేయాలని, అర్హులైన వారు పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్నట్లయితే వారి పత్రాలను కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. ఈ కార్యాలయంలో కార్యాలయ పర్యవేక్షకులు కరుణాకర్‌రావు, టీఏలు సౌజన్య, పురుషోత్తం, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్యకు సూచించారు. నకిరేకల్ నియోజకవర్గం నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొండేటి మల్లయ్య ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతలంతా హైదరాబాద్‌లోని గాంధీభవన్‌కు సోమవారం చేరుకుని ఠాక్రేను కలిశారు. ముందుగా ఆయనను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం నియోజకవర్గ నాయకులతో ప్రత్యేకంగా మాట్లాడారు. నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని కొండేటి మల్లయ్యకు సూచించారు. ఈ సందర్భంగా కొండేటి మల్లయ్య మాట్లాడుతూ తాను గత 15ఏండ్లుగా నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తున్నానని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగువేస్తామని అన్నారు. గాంధీ భవన్‌కు వెళ్లిన వారిలో టీపీసీసీ ఉపాధ్యక్షులు చెరుకు సుధాకర్, రాష్ట్ర నాయకులు చామల శ్రీనివాస్, పీసీసీ డెలికేట్ సుంకరబోయిన నర్సయ్యయాదవ్, సీనియర్ నాయకులు జటంగి వెంకటనర్సయ్య యాదవ్, లింగాల వెంకన్న, యాసకర్ణాకర్‌రెడ్డి, జమీరుద్దీన్, సాల్వేర్ అశోక్, బొప్పని యాదరిగి, పల్ రెడ్డి ఉపేందర్ రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి, ముక్కామల శేఖర్, బడుగుల చంద్రశేఖర్ యాదవ్, మేడి విజయ్ పాల్గొన్నారు.

7 నుండి మిషన్ ఇంద్రధనుష్

- కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



చిన్నారులు, గర్భిణీ మహిళలకు నూటికి నూరు శాతం వ్యాక్సినేషన్ అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఆగస్టు 7 వ తేదీ నుండి మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మిషన్ ఇంద్ర ధనుష్‌పై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువు మొదలుకుని ఐదేళ్ల లోపు చిన్నారులు, గర్భిణీ మహిళలకు అవసరమైన వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వనున్నట్టు తెలిపారు. వివిధ కారణాల వల్ల ఎవరైనా టీకాలు తీసుకోకుండా తప్పిపోయినట్లైతే, అలాంటి వారిని గుర్తించి వ్యాక్సినేషన్ లక్ష్యాన్ని సాధించేందుకు మూడు విడతలుగా మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమాన్ని అమలు చేయనున్నామని వివరించారు. మొదటి విడతగా ఆగస్టు 7 నుండి 12 వ తేదీ వరకు, రెండవ విడతగా సెప్టెంబర్ 11 నుండి 16 వ తేదీ వరకు, మూడవ విడతగా అక్టోబర్ 9 నుండి 14 వ తేదీ వరకు మిషన్ ఇంద్రధనుష్ కొనసాగుతుందని తెలిపారు. ఆశా వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటి సర్వే నిర్వహిస్తూ, టీకాలు వేయించుకొని చిన్నారులు, గర్భిణీలను గుర్తించి వ్యాక్సిన్‌లు ఇస్తారని తెలిపారు. ఇళ్లకు వచ్చే సిబ్బందికి ప్రజలు సహకరించాలని, జిల్లాలో పూర్తి స్థాయిలో వ్యాక్సినేషన్ లక్ష్య సాధనకు తోడ్పాటును అందించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండల్‌రావు, జిల్లా ఇమ్యూ నైజేషన్ అధికారి మహ్మద్ అబ్దుల్ జమీర్, ఐసీడీఎస్ అధికారిణి కృష్ణ వేణి, జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చదువుకోవాలనే వారికి ఓపెన్ స్కూల్ సొసైటీ విద్యావకాశం

చదువుకోవాలనే కోరిక గలవారి ఉజ్వల భవిష్యత్తుకు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ విద్యావకాశాన్ని కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ అర్‌వీ.కర్ణన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ఓపెన్ స్కూల్ సొసైటీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో 10వ తరగతి వరకు వివిధ కారణాలు వలన చదువు కొనసాగించలేని వారి కోసం, ముఖ్యంగా బాలికలు, మహిళలు, గ్రామీణ యువత, పనిచేసే స్త్రీ, పురుషులు, ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు మైనారిటీలు, ఇతరులకు విద్యను అందించడమే తెలంగాణ ఓపెన్ స్కూల్ ముఖ్య ఉద్దేశం అన్నారు. 2023-24 సంవత్సరానికి ఓపెన్ ఎస్.ఎస్.సి.,ఓపెన్ ఇంటర్ ప్రవేశాలు ప్రారంభం అయినట్లు,10ఆగస్ట్ 2023 వరకు నిర్దిష్ట రుసుముతో,11ఆగస్ట్ నుండి 31ఆగస్ట్ 2023 వరకు ఆలస్య రుసుముతో గడువు ఉందని కలెక్టర్ తెలిపారు. మరిన్ని వివరాలకు సమీపంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లేదా ఉమ్మడి నల్లగొండ జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ 8008403523 నెంబరును సంప్రదించాలని సూచించారు.

జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు పెంచి అర్హులైన వారికి సహాయ కార్యదర్శులుగా నియమించాలి డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం 26వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులు బతుకమ్మ ఆటలు ఆడి ముఖ్యమంత్రి కేసీఆర్ మనసు మారాలని కోరుతూ బతుకమ్మకు వినతి పత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా కన్వీనర్ కొండ వెంకటయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.నరసింహ, నార్కట్‌పల్లి మండల అధ్యక్షులు మంద ఎల్లయ్య, సీఐటీయూ నాయకులు ఎండీ.గౌసుద్దీన్, శివ, శంకరప్ప, సామ సునీత, గోసుల వెంకటేశం, చిక్కుల రమేష్, దండు లింగయ్య, జీపీ కార్మికులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మర్రిగూడ మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో జీపీ కార్మికులు సోమవారం 26వ రోజు సమ్మెలో భాగంగా తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ మెడకు ఉరితాడు వేసుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు వట్టిపల్లి హనుమంతు, ఊరిపక్క లింగయ్య, పెరుమాండ్ల మంజుల, పోలేపల్లి రాములు, నక్క నరసింహ, పంపు ముత్తమ్మ, సిల్వేరు మహేష్, మైలారం నరసింహ, గిరి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

దళిత ఆత్మీయ సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ఈనెల 6న నల్గొండలో నిర్వహించే దళిత ఆత్మీయ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ ఆదిమల్ల శంకర్ అన్నారు. సోమవారం ఆయన పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ 9 సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో దళితులు అన్యాయానికి గురయ్యారన్నారు. ఎన్నికల్లో దళితులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో దళితులు ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.సలీం, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బిక్షమయ్యగౌడ్, నాయకులు పందిరి అశోక్, దేవరకొండ మహేందర్, భిక్షం, వరప్రసాద్, వెంకటయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని పర్వేదుల గ్రామానికి చెందిన దేవసాని శిశుపాల్‌రెడ్డి (45) సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి గ్రామానికి వచ్చి శిశుపాల్‌రెడ్డి మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే నీమా నాయక్ తండా పంచాయతీ పరిధిలోని పూల్యా తండాకు చెందిన రాత్లావత్ తులసీరాం గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ ఛైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, మాజీ ఎంపీపీ రామావత్ శంకర్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా నాయకులు గడ్డంపల్లి వినయ్‌రెడ్డి పాల్గొన్నారు.

అందరికీ దళిత బంధు వచ్చేలా చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఆరుగురికి మాత్రమే కాకుండా గ్రామంలో దళితులందరికీ దళిత బంధు వచ్చేలా చర్యలు తీసుకోవాలని తిప్పర్తి మండలం సర్వారం గ్రామానికి చెందిన పలువురు దళితులు సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపి అనంతరం అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని సర్పంచ్ ఆరుగురికి మాత్రమే దళిత బంధు వచ్చేలా ఏర్పాటు చేస్తున్నారని, గ్రామంలో 130 మంది దళిత కుటుంబాలు ఉన్నాయని, ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాపకంటి సతీష్, దారమల్ల రాంప్రసాద్, సైదులు, ప్రభాకర్, మస్తాన్, మంజుల, నాగలక్ష్మి, సరిత, రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎస్పీ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



బదిలీపై జిల్లాకు వచ్చిన నూతన కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్‌ను జిల్లా ఎస్పీ కే.అపూర్వరావ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి బోకెను అందజేశారు.

మంగమ్మ మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

పట్టణానికి చెందిన దుమ్మాటి మంగమ్మ సోమవారం మృతి చెందారు. ఆమె మృతదేహాన్ని టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాక కార్యదర్శి దైద రవీందర్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట స్వామి, శ్రీరంగం, ఎండీ.యూసుఫ్, అబ్దుల్ మజీద్, దీకొండ ధనమ్మ, నల్గొండ మహేష్, పందిరి సతీష్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ -చింతపల్లి



గుర్తుతెలియని వారం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన చింతపల్లి మండలంలోని కురుమేడు హెచ్ పి పెట్రోల్ బంక్ సమీపంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం గొల్లపల్లి గ్రామపంచాయతీ సమైక్య నగర్ చెందిన కొండ్రెడ్డి జంగయ్య(43) ఉదయం హైదరాబాద్ నాగార్జునసాగర్ రహదారిలో బైక్ పై వెళుతుండగా కురుమేడ్ గేట్ హెచ్పి పెట్రోల్ బంక్ సమీపంలో వెనుక నుంచి గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టడంతో అక్కడే పడిపోయాడు. అక్కడే ఉన్న వారు అంబులెన్స్ కు సమాచారం ఇచ్చి మాల్లో ఉన్న పీపుల్స్ హాస్పిటల్ లో చేర్పించగా సీరియస్ కండిషన్ ఉండడంతో హైదరాబాద్ గాంధీకి తరలించారు అక్కడే చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య భాగ్యమ్మ ముగ్గురు కుమారులు ఉన్నారు. మృతుని తమ్ముడు కొండ్రెడ్డి రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ రెడ్డి తెలిపారు.